ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం, మార్చి 8, 2026 | సంపుటి - 22 | సంచిక 161 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



## శాంతియుత వాతావరణమే శ్రీరామరక్ష

### 130 మంది మావోయిస్టులు లొంగుబాటు

### 124, ఆయుధాలు, 5205 తూటాలు సరెండర్

- లొంగిన మావోయిస్టులకు ఆర్థిక, ఆరోగ్య భద్రత
- లొంగిన వారికి హోదాను బట్టి నగదు ప్రోత్సాహకం
- గణపతి కూడా లొంగి పోవాలన్న సీఎం రేవంత్

**హైదరాబాద్,మార్చి7(నినాదం):** శాంతియుత వాతావరణంలోనే సమస్యకు పరిష్కారం దొరుకుతుందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. లొంగిపోయిన మావోయిస్టుల ఆర్థిక, ఆరోగ్య భద్రతకు భరోసా కల్పిస్తాం. ఇంకా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు లొంగిపో వాలి. లొంగిపోయిన మావోయిస్టులకు అవసరమైన వసతులు కల్పిస్తామని అన్నారు. 130 మంది మా వోయిస్టులు శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎదుట లొంగిపోయారు. దేవ్‌జీకి చెందిన పీఎల్‌జీఏ కమిటీ మొత్తం సరెండర్ అయిపోయింది. మావోయిస్టులు తమ ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. మొత్తం 124 ఆయుధాలను సరెండర్ చేశారు.

▸▸తరువాయి2లో..

### ప్రపంచస్థాయి ఏఐ ఆర్థిక

## ఆవిష్కరణల కేంద్రంగా హైదరాబాద్

- ఐటి, పరిశ్రమలు, వాణిజ్య శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు




**హైదరాబాద్, నినాదం:** కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత ఆర్థిక సాంకేతిక రంగంలో హైదరాబాద్ గ్లోబల్ హబ్‌గా ఎదుగుతోందని ఐటి, పరిశ్రమలు, వాణిజ్య శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. శనివారం నాడు బాచుపల్లిలోని విజ్ఞానజ్యోతి ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ (VJIM) లో ఫిక్కి (Federation of Indian Chambers of Commerce & Industry –ఫిక్కీ) నిర్వహించిన సిఎఫ్ ఓ ల సదస్సులో ఆయన కీలకోపన్యాసం చేసారు.

▸▸తరువాయి2లో..



2

### సివిల్స్ 55వ ర్యాంకర్ సృజనకు మంత్రి శ్రీధర్ బాబు విషెస్



### ఈ సీజన్‌లోనే అత్యధిక ఉష్ణోగ్రతలు

- వాడగాలులు వీచే అవకాశం
- అప్రమత్తంగా ఉండాలని వైద్యారోగ్యశాఖ హెచ్చరిక

హైదరాబాద్, నినాదం: రాష్ట్రం నిప్పుల కొలిమిలా మారుతున్నది. ఈ సీజన్‌లోనే అత్యధిక గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మార్చి మొదటి వారంలోనే ఎండలు మండుతున్నాయి. రానున్న రోజుల్లో మరింతగా పెరిగే అవకావం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. తీవ్రమైన ఎండలతో పాటు వడగాల్పులు వీచే అవకాశముున్నదని హెచ్చరించింది.

6

### అన్నిరంగాల్లో ఎఐ విప్లవం

#### ఎఐని అంది పుచ్చుకోవడంలోనూ ముందంజలో మహిళ

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇప్పుడు ప్రపంచాన్ని,పని వాతావరణాన్ని సమూలంగా మారుస్తున్నది. అన్ని రంగాల్లో తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రస్తుత తరుణంలో... భారతదేశం లోని మహిళా ఉద్యోగులు ఏఐని స్వీకరించడంలో పురుషులతో సమానంగానే కాకుండా, వారి కంటే ముందున్నారని ప్రపంచంలోనే అతిపెద్ద ప్రొఫెషనల్ నెట్‌వర్క్ అయిన 'లింక్డఇన' తాజా పరిశోధనలో వెల్లడైంది.



### మహిళల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- మహిళా సంఘాలకు శాశ్వత భవనాలు మంజూరు చేశాం
- సోలార్ విద్యుత్ ఉత్పత్తితో ఆదాయం వచ్చేలా ప్రణాళికలు
- రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క

5

### మావోయిస్టు లేఖల లోగుట్టు తేల్చండి

- పోలీసులకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్ పిర్యాదు
- పదేపదే లేఖలు వస్తున్నా మూలాలు కనుగొనడంలో పోలీసులు విఫలమని విమర్శ

2

# మహిళల రక్షణ సమాజం బాధ్యత

## మహిళా వేధింపులను నిలదీసే సమాజం రావాలి

- వారి కోసం ఎన్నో చట్టాలు తెచ్చాం
- ఆర్థిక స్వావలంబన కోసం పథకాలు అమలు
- స్టాండ్ విత్ హర్ కార్యక్రమంలో సీఎం రేవంత్



**హైదరాబాద్,మార్చి7(నినాదం):** మహిళల రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. జేఎన్‌టీయూ ఆడిటోరియంలో 'స్టాం డ్ విత్ హర' కార్యక్రమంలో సీఎం రేవంత్ పాల్గొన్నారు. మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు తీసుకొస్తున్నాం. వారు ఆర్థికంగా బలపడాలనే ఆలోచనతోనే మహిళాశక్తి పథకం తీసుకొచ్చాం. మహిళలపై ప్రభుత్వానికి సంపూ ర్ణ విశ్వాసం ఉంది. వారి ప్రాధాన్యం గుర్తించి పార్టీలో పదవులు ఇస్తున్నాం. ఆర్టీసీలో వెయ్యి బస్సులకు మహిళలే యజమానులు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తోంది.

▸▸తరువాయి2లో..

## మా దాడులు ఉద్దేశ్యపూర్వకం కాదు

- గల్ఫ్ దేశాలకు ఇరాన్ అధ్యక్షుడి క్షమాపణలు
- ఖమేనీ నలుగురు కుమారులు క్షేమం
- ఆన్‌లైన్‌లో ఫోటోలు విడుదల

2

**టెహ్రాన్, (నినాదం):** గల్ఫ్ దేశాలకు ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజిష్కియాన్ క్షమాపణలు చెప్పారు. ఇరుగుపొరుగు దేశాలపై క్షిపణలు, డ్రోన్ దాడులు చేసే ఉద్దేశం తమకు లేదని చెప్పారు. అయితే ఆయా దేశాలు తమ భూభాగాల నుంచి ఇరాన్‌పై దాడిని ప్రారంభించకుంటే తాము కూడా దాడి చేయమని అన్నారు. ఇరాన్ తాత్కాలిక నాయకత్వ మండలి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు.





2

### ట్రంప్, ముఖ్య నేతల హత్యకు ప్లాన్

#### ఇరాన్ ప్రోద్బలంతో రంగంలోకి ఆసిఫ్ మర్చంట్

#### పాకిస్థానీని దోషిగా తేల్చిన స్థానిక కోర్టు

**న్యూయార్క్, నినాదం:** డోనాల్ట్ ట్రంప్‌ను హత్య చేసేందుకు ప్లాన్ చేసిన కేసులో పాకిస్థానీ వ్యక్తిని అమెరికా న్యాయశాఖ శుక్రవారం దోషిగా తేల్చింది. ఇరాన్ ఆదేశాల ప్రకారం అతను అమెరికా రాజకీయ వేత్తలను హత్య చేసేందుకు ప్లాన్ చేసినట్లు అమెరికా న్యాయశాఖ ఆరోపించింది.

# సీఎం చెప్పినా ఆపుతలే..!

- కాగజ్ నగర్ లో బరితెగించిన మిల్లర్
- పట్టపగలే పీడీఎస్ రైస్ కొనుగోలు
- మినీ వ్యాన్లు,ఆటోలతో రవాణా
- ధర్జాగా డిఫాల్టు మిల్లర్లకు తరలింపు



భారీ ఆరోపణలు ఎదురుకుంటున్న పట్టణంలోని ఓ రైస్ మిల్

**కాగజ్‌నగర్, మార్చి 7(నినాదం):**

**కొన్నేళ్లుగా వేళ్లూనుకున్న సీఎంఆర్ స్కామ్ పై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంత సీరియస్ గా చెప్పినా కొందరు అక్రమార్కులు మాత్రం తమ దందాను ఆపడంలేదు.**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ లో శనివారం పట్టుబడ్డ ఓ ఆటోనే దీనికి సాక్ష్యంగా నిలిచింది. 'కాగజ్ నగర్ మిల్లర్..రెబ్బెన స్మగ్లర్' అనే శీర్శికతో నినాదం దినపత్రికలో శనివారం ఓ ప్రత్యేక కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన జిల్లా స్పెషల్ బ్రాంచ్ పోలీసులు కాగజ్ నగర్ పట్టణ శివారులో అక్రమంగా పిడిఎస్ బియ్యాన్ని తరలిస్తున్న ఓ ఆటోను పట్టుకున్నారు.అనంతరం స్థానిక పోలీసులకు అప్పగించగా వారు బాధ్యులపై కేసు నమోదు చేసారు.

### కాస్త ఆగితే అసలు దొంగే దొరికేదట..!

పట్టణ శివారున గల ఓ రైస్ మిల్ లో పూర్తిగా పిడిఎస్ బియ్యం స్మగ్లింగ్ జరుగుతోందనే పెద్ద ఎత్తున ఆరోపణలున్నాయి. మినీ వ్యాన్లు,ఆటోలు,చిన్న చిన్న బైక్ ల పై సైతం తెచ్చే రేషన్ బియ్యాన్ని సదరు మిల్లు నిర్వాహకుడు కొని ఆపై డిఫాల్టు మిల్లర్లకు ఎక్కువ ధరకు అమ్ముతాడని తెలిసింది.కాగా శనివారం నాటి సదరు ఆటో సైతం అదే సమీపంలో పోలీసులకు చిక్కటం ప్రధాన్యత సంతరించుకుంది.ఇంకాస్త వెయిట్ చేసి ఉంటే ఆ ఆటో నేరుగా సమీపానగల మిల్లులోకే వెళ్లేదని,అప్పుడు దాడి చేసి ఉంటే కొసరుతో పాటు అసలు బడా దొంగ సైతం రెడ్ హ్యాండెడ్ గా చిక్కేవాడని స్థానికులు భావిస్తున్నారు.అయితే లోకల్ పోలీసుల కళ్లుగప్పిన సదరు బియ్యం రవాణాదారుడు కనీసం ఎస్పీ పోలీసులకైనా పట్టుబడ్డందుకు పలువురు సామాజికవాదులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇంతకాలం గడిచిందేదో గడిచింది ఇకనైనా సంబంధిత అధికారులంతా సమన్వయంతో పనిచేసి ఈ దందాకు పుర్తిగా చెక్ పెడితే సీఎం ఆకాంక్ష నెరవేర్చినవారవుతారని పలువురు అభిప్రాయపడుతున్నారు.

### అక్రమ బియ్యం పట్టివేత, కేసు..

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ మండలంలోని వేంపల్లి వద్ద అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని శనివారం పోలీసులు పట్టుకున్నారు. సిర్పూర్ (టి) ఎస్సై సురేష్ ఈ కేసు కు సంబంధించిన వివరాలను వెల్లడించారు. కాగజ్నగర్ పట్టణానికి చెందిన మహమ్మద్ అశ్వక్ మహారాష్ట్రలోని వీరూరులో అమ్ముకోవడానికి లబ్ధిదారుల వద్ద నుంచి ఏడు క్వింటాళ్ల బియ్యం సేకరించి ఆటోలో తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు. నిందితుడు అశ్వక్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుగుతున్నట్లు ఆయన వివరించారు.

### మహిళల హాకీకి మహత్తర ఏర్పాట్లు

#### అంతర్జాతీయ టోర్నీలకు కేరాఫ్ గా హైదరాబాద్

#### తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారు

2

### 99 రోజుల్లో నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలి

#### హౌసింగ్ బోర్డులోని 5వేల రిజిస్ట్రేషన్ల పక్రియ పూర్తిచేయాలి

#### పోర్టల్‌ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

2

*ప్రజాపాలన `ప్రగతి నివేదిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా హౌసింగ్ బోర్డు పరిధిలో పెండింగ్‌లో ఉన్న ఐదు వేల రిజిస్ట్రేషన్‌లను క్లియర్ చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.*

### గద్దర్ సినీ అవార్డుల ప్రకటన

- ఉత్తమ చిత్రంగా రాజు వెడ్స్ రాంబాయి
- సుద్దాల అశోక్ తేజకు సినారె అవార్డు
- ఉత్తమ ద్వితీయ చిత్రంగా దండోరా
- ఉత్తమ తృతీయ చిత్రంగా ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో
- ఉత్తమ నటుడిగా నాగచైతన్య..
- ఉత్తమ నటిగా రష్మిక మందన్నా
- ఉత్తమ దర్శకుడిగా సాయిలు
- ఉత్తమ సంగీత దర్శకుడు `మార్క్ రాబిన్
- ఉగాది రోజు అవార్డుల బహుకరణ
- చిరంజీవికి ఎన్టీఆర్ జాతీయ అవార్డు
- కమలహాసన్‌కు పైడి జయరాజ్ అవార్డు

12 వినోదం



### రైతుబంధు ఇంకా ఎప్పుడిస్తరు..?

2

- మూడు పంటలకని చెప్పి ఒక్కి కూడా ఇవ్వరా
- కరీంనగర్ జిల్లాలో పర్యటించిన హరీష్ రావు



# బెస్ట్ ప్రాక్టీసెస్ సెమినార్‌కు గట్టు ఎంపిక గర్వకారణం

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



**గద్వాల బ్యూరో మార్చి 7 ( నినాదం)**

నీతి ఆయోగ్ నిర్వహించనున్న ప్రాంతీయ బెస్ట్ ప్రాక్టీసెస్ సెమినార్‌కు జోగులాంబ గద్వాల జిల్లా గట్టు బ్లాక్ ఎంపిక కావడం జిల్లాకు గర్వకారణమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. నీతి అయోగ్ ఆస్పిరేషనల్ బ్లాక్స్ కార్యక్రమం కింద దేశ వ్యాప్తంగా ఎంపికైన వివిధ జిలాల్లో నిర్దేశిత అంశాల్లో అమలు చేస్తున్న ఉత్తమ పద్ధతులను గుర్తించి ఇతర ప్రాంతాల ప్రతినిధులతో వాటిని పంచుకునేందుకు ఈనెల తొమ్మిదిన విశాఖపట్నంలో నీతి ఆయోగ్ ఈ సెమినార్‌ను నిర్వహిస్తున్నట్లు శనివారం తెలిపారు.ఈ కార్యక్రమంలో దక్షిణ మండలం–3 పరిధిలో మొత్తం ఆరు రాష్ట్రాలు పాల్గొంటున్నాయని కలెక్టర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుంచి జోగులాంబ గద్వాల మరియు నిర్మల్ జిల్లాలు మాత్రమే ఎంపిక కావడం విశేషమన్నారు. ఇతర జిల్లాల నుంచి అనేక ప్రతిపాదనలు వచ్చినప్పటికీ గట్టు బ్లాక్‌లో విద్యా రంగంలో అమలు చేస్తున్న కార్యక్రమాల గురించి సెమినార్లో తెలియజేసేందుకు గట్టు బ్లాక్ ఎంపిక కావడం జిల్లాకు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చాయని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నంలో జరిగే ఈ సెమినార్‌లో గట్టు బ్లాక్ లో విద్యారంగం సాధించిన ప్రగతిపై ఇతర రాష్ట్రాలతో పంచుకునేందుకు అవకాశం కలిగిందని తెలిపారు. ఈ సెమినార్‌లో జోగులాంబ గద్వాల్ జిల్లా తరఫున జిల్లా కలెక్టర్ గా తాను పాల్గొని గట్టు బ్లాక్‌లో విద్యా రంగంలో అమలు చేస్తున్న కార్యక్రమంపై ప్రెజెంటేషన్ ఇవ్వనున్నట్లు తెలిపారు. జిల్లాలో వెనుకబడిన గట్టు మండలంలో గతంలో విద్యా రంగంలో తక్కువ అక్షరాస్యత, పత్తికోత సమయంలో విద్యార్థుల సీజనల్ డ్రాప్‌అవుట్స్, పాఠశాలల్లో సబ్జెక్ట్ టీచర్ల కొరత, తక్కువ ఫలితాలు వంటి సమస్యలు ప్రధానంగా ఉండేవని తెలిపారు. ఈ పరిస్థితిని పరిగణనలోకి తీసుకొని ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాంలో భాగంగా విద్యా రంగాన్ని బలోపేతం చేయడానికి వ్యూహాత్మక చర్యలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు. గట్టు బ్లాక్‌లో విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి గత రెండు సంవత్సరాల్లో విద్యా వాలంటీర్ల నియామకం, సాయంత్రం ప్రత్యేక తరగతులు, మాదిరి పరీక్షల నిర్వహణ, తదితర కార్యక్రమాలను అమలు చేసినట్లు తెలిపారు. పత్తికోత సమయంలో పిల్లలు పనికి వెళ్లకుండా గట్టు, కేటీ దొడ్డి మండలాల్లో బాల కార్మిక వ్యవస్థ నిరోధక చర్యలు చేపటినట్లు వివరించారు. 9వ–12వ తరగతి విద్యార్థుల కోసం కెరీర్ గైడెన్స్, ప్రేరణాత్మక కార్యక్రమాలు, డ్రాప్‌అవుట్ విద్యార్థులను తిరిగి పాఠశాలలకు తీసుకురావడానికి గ్రామ, మండల స్థాయిలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కలిపించినట్లు తెలిపారు. భవిష్య భారత్, టీచ్ ఫర్ చేంజ్, ఎంవీ ఫౌండేషన్, తదితర స్వచ్ఛంద సేవ సంస్థల సహకారంతో ఉదయం పోషకాహార కార్యక్రమాలు అమలు చేయడం వలన విద్యార్థుల హాజరు శాతం పెరిగింది అన్నారు. విద్యార్థులకు చదువుపై ఆసక్తి పెంచడమే కాక క్రీడలు, సాంస్కృతిక రంగాల్లో వారిని పాలుపంచుకునేలా ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు. దాంతో పదవ తరగతి ఫలితాలు గణనీయంగా మెరుగయ్యాయని తెలిపారు. ఈ విజయానికి కారణం విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధుల సమిష్టి కృషి పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా విద్యా రంగంలో, నిర్దేశిత ఇతర అంశాల్లోనూ మరిన్ని వినూత్న కార్యక్రమాలు చేపట్టి జిల్లాకు మంచి పేరు తీసుకొచ్చేందుకు జిల్లా అధికార యంత్రాంగం, స్వచ్ఛంద సేవా సంస్థలు కలిసికట్టుగా పనిచేస్తాయని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.

# మధిరలో ట్రాఫిక్ ఉల్లంఘనలపై పోలీసుల ఉక్కుపాదం



## సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ డి రమేష్ హెచ్చరిక

**మధిర, మార్చి 7(నినాదం):**

మధిర పట్టణంలో ఇకపై ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులపై కఠిన చర్యలు మధిర సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ డి రమేష్. డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ ఫోన్ వాడటం, సరైన పత్రాలు లేకపోవడం వంటి అంశాల పైన ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. గురువారం పట్టణంలోని ప్రధాన కూడళ్ళలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు ఈ తనిఖీల్లో భాగంగా లైసెన్స్ లేని వారు, ఆర్ సి పత్రాలు సరిగా లేని వాహనాలను గుర్తించారు. సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తున్న వారిని, వాహనాలపై చర్యలు తీసుకున్నారు. నిబంధనలు అతిక్రమించిన సుమారు 30 వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు వాహనాలను పట్టుకోవడమే కాకుండా, వాహనదారులలో మార్పు తీసుకురావడానికి సిఐ రమేష్, ఎస్సై కిషోర్, నమిత, ఒక ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరి బాధ్యత నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వల్ల ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంది. వాహనదారులు తప్పనిసరిగా అన్ని రకాల పత్రాలను కలిగి ఉండాలి పట్టుబడిన వాహనదారులు తమ వాహనానికి సంబంధించిన ఒరిజినల్ పత్రాలను చూపించి, తగు విచారణ అనంతరం వాహనాలను తీసుకెళ్లాలని సూచించారు. ఇకపై నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఎవరిని ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.మధిర పోలీసులు తీసుకుంటున్న ఈ నిర్ణయం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో ప్రమాదాలు తగ్గుతాయని ఆశిస్తున్నారు.

# ప్రతి విద్యార్థి పరిశుభ్రత సూత్రాలను పాటించాలి

## నాగర్ కర్నూల్ జిల్లా డీఈవో ఏ. రమేష్ కుమార్

**నాగర్ కర్నూల్ మార్చి 7 ( నినాదం)**

గాంధీజీ చెప్పిన పరిశుభ్రత సూత్రాలను ప్రతి విద్యార్థి తూచా తప్పకుండా పాటించాలని. నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలను డిఈవో రమేష్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బందితో కలిసి పాఠశాలల గదులు, ప్రాంగణం మరియు పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించడమే లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ పరిశుభ్రమైన వాతావరణం విద్యార్థుల ఆరోగ్యానికి ఎంతో అవసరమని. పాఠశాలల పరిసరాలు ఎల్లప్పుడూ శుభ్రంగా ఉండేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు చిన్నప్పటి నుంచే పరిశుభ్రత అలవాట్లు నేర్పితే భవిష్యత్తులో వారు బాధ్యత గల పౌరులుగా ఎదుగుతారని అన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించాలని . ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల పర్యావరణం దెబ్బతినడమే కాకుండా పారిశుధ్య సమస్యలు కూడా ఏర్పడుతున్నాయని చెప్పారు. పాఠశాల పరిసరాల్లో ఎక్కడైనా చెత్త కనిపిస్తే దానిని తీసి డస్ట్‌బిన్‌లో వేయాలని విద్యార్థులకు సూచించారు. ఎవరైనా రోడ్డుపై లేదా పాఠశాల ప్రాంగణంలో చెత్త వేస్తే ఆ చెత్తను తీసి డస్ట్ బిన్ లో వేయడం ద్వారా సమాజానికి మంచి సందేశం ఇచ్చినవార మౌతామన్నారు. మున్సిపల్ మరియు గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చెత్త సేకరణ వాహనాల ద్వారా పాఠశాలలలో సేకరించిన చెత్తను తరలించేలా ప్రతి ప్రధానోపాధ్యాయుడు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాలలలో పరిశుభ్రతపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థుల్లో అవగాహన పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.









## ఖమ్మంపాడులో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక

**మధిర, మార్చి 7(నినాదం):**

ప్రజా పాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా కంభంపాడు గ్రామ సర్పంచ్ మరియు పాలక వర్గం, ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో శనివారం యుపిఎస్ ఖమ్మంపాడు పాఠశాల ఆవరణలో పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ తాళ్లూరి అర్చన, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ వి సత్యనారాయణ, మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.









## ప్రభుత్వ మెడికల్ కళాశాలలో మహిళా దినోత్సవ వేడుకలు

**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 7 (నినాదం)**

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలోని వైద్యులు, సిబ్బంది, కార్మికులను ఘనంగా సన్మానించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్. కృష్ణ మోహన్ మాట్లాడుతూ మహిళలు కుటుంబం, సమాజానికి బలమైన ఆధారమని పేర్కొన్నారు. కుటుంబ ఆరోగ్యం, పిల్లల భవిష్యత్తు, సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.బి.వి.నాగమోహన్, కిషోర్ కుమార్, ఎడి రమాదేవి, కళాశాల సూపరింటెండెంట్ పెద్దోళ్ళ నాగరాజు, అసోసియేట్ ప్రొఫెసర్స్, అసిస్టెంట్ ప్రొఫెసర్స్, ట్యూటర్స్, పీజీ విద్యార్థులు, ఎంబిబిఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## కారేగాం తాండాలో ప్రజా పాలన–ప్రగతి పాలన కార్యక్రమం

**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 7 (నినాదం)**



నిజామాబాద్ జిల్లా చందూర్ మండలం కారేగాం తాండా ప్రజా పాలన – ప్రగతి పాలన కార్యక్రమం కార్యక్రమం నిర్వహించారు. రెండవ రోజు శనివారం సర్పంచ్ డా. రమావత్ లాల్ సింగ్ సమక్షంలో ప్రజా పాలనలో భాగంగా 2వ వార్డు లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల , అంగన్వాడీ కేంద్రం ఆవరణలో పెరిగిన పిచ్చి మొక్కలను శుభ్రం చేయించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ తారా చంద్ , వార్డు సభ్యులు బలరాం , కార్యదర్శి దుర్గా ప్రసాద్ ప్రధానోపాధ్యాయులు సాయిలు అంగన్వాడీ టీచర్ సక్కు పాల్గొన్నారు.



## అగ్గిపాలైన మూడు ఎకరాల తోట

### రైతును ప్రభుత్వం ఆదుకోవాలి: దొండపాటి రమేష్

**పామాయిల్, నిమ్మ, జామ, కొబ్బరి తోట దగ్ధం**

**నష్టపోయిన రైతుకు తక్షణ సహాయం అందించాలని డిమాండ్**

**ఖమ్మం ప్రతినిధి, మార్చి 7 (నినాదం)**

ఖమ్మం జిల్లా బోనకల్ మండలం రాయన్నపేట గ్రామానికి చెందిన రైతు పోతురాజు లావణ్యకు చెందిన మూడు ఎకరాల తోటలో జరిగిన అగ్ని ప్రమాదాన్ని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్ పరిశీలించారు. మొన్న జరిగిన అగ్ని ప్రమాదంలో పామాయిల్, నిమ్మ, జామ, కొబ్బరి చెట్లతో ఉన్న తోట పూర్తిగా అగ్గిపాలై బూడిదైపోయిందని ఆయన తెలిపారు. లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి పంటలు చేతికొచ్చే సమయంలో ఇలా అగ్నికి ఆహుతి కావడం ఎంతో దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఘట నపై ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి నష్టపోయిన రైతును అన్ని విధాలుగా ఆదుకో వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. రైతు తిరిగి కోలుకు నేందుకు అవసరమైన ఆర్ధిక సహాయం, ప్రభుత్వ సహకారం వెంటనే అందించాలని దొండపాటి రమేష్ డిమాండ్ చేశారు.అలాగే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కూడా ఆయన సూచించారు.

# వైద్యులపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం

**అధికారులు ఉదాసీనంగా ఉంటే చర్యలు తప్పవు..**

**పరిశుభ్రత కచ్చితంగా పాటించాలి.**

**నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్**

**నాగర్ కర్నూల్ మార్చి 7 (నినాదం)**





తెల్కపల్లి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలో ఉన్న అపరిశుభ్రతను గమనించిన కలెక్టర్ వైద్య సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల కార్యక్రమంలో తొలి థీమ్‌గా చేపట్టాల్సిన పరిశుభ్రత కార్యక్రమాలు ఎందుకు నిర్వహించలేదని వైద్యులను జిల్లా కలెక్టర్ ప్రశ్నించారు. ఒక రోజు ముందుగానే పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించినప్పటికీ అమలు చేయకపోవడంపై కలెక్టర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై అధికారులు ఉదాసీనంగా ఉండొద్దని, 99 రోజుల తర్వాత పనిచేసిన వారికి ప్రశంసలు ఉంటాయని, పనిచేయని వారికి చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో పరిశుభ్రత కీలకమని పేర్కొన్నారు. అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ఆరోగ్య కేంద్రంలోని అన్ని విభాగాలను సందర్శించి వాటి పనితీరుపై సంబంధిత వైద్య, ఆరోగ్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవల కోసం వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రి పరిసరాల్లో పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని సిబ్బందికి ఆదేశించారు. సాయంత్రం మరోసారి ఆరోగ్య కేంద్రాన్ని సందర్శిస్తానని, అప్పటివరకు పరిశుభ్రత కార్యక్రమాలను పూర్తిచేయాలని సిబ్బందికి సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, వైద్యులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# ఊపిరితిత్తుల సంరక్షణే ఆరోగ్యం

## డాక్టర్ కాట్రగడ్డ యమున

**సేవా కార్యక్రమాలకు ఆర్థిక సహకారం అందిస్తాం - బ్యాంక్ ఎంప్లాయ్ కె.రమేష్.**

**-వచ్చే బడ్జెట్లో ఆరోగ్య రంగానికి ఎక్కువ నిధులు కేటాయించాలి - నున్నా నాగేశ్వరరావు**

**ఖమ్మం, మార్చి 7 (నినాదం ):**









ఆరోగ్య సంరక్షణ కోసం డాక్టర్లు ఇచ్చే సలహాలను పాటించి ఆచరణలో పెడితేనే మనిషి జీవనశైలి దృఢంగా వుంటుంది అని నగర ప్రముఖులు డాక్టర్ కాట్రగడ్డ యమున, నున్నా నాగేశ్వరరావు, కె.రమేష్ పేర్కొన్నారు. శనివారం నెల నెలా ఉచిత మెడికల్ క్యాంపులో భాగంగా మంచికంటి పంక్షన్ హల్ లో ఉచిత మెడికల్ క్యాంపు విజయవంతంగా జరిగింది. బివికె మరియు సిపిఎం పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి నెల శనివారం జరుగుతున్న నేపథ్యంలో శనివారం నాలుగు వందల పేషెంట్లకు బిపి, షుగర్, మూర్చ పేషెంట్లకు నెలకు సరిపడా మందులు పంపిణీ చేశారు. ప్రముఖ ఛాతీ వైద్య నిపుణులు కాంట్రగడ్డ యమున పలువురు పేషెంట్లకు ఈసీజీ, పిఎఫ్‌టీ టెస్ట్ లు ఉచితంగా చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఊపిరితిత్తుల సంరక్షణే ఆరోగ్యానికి నిలువుటద్దం అని తెలిపారు. రెగ్యులర్ గా సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా మనిషి తన జీవిత కాలం ఎక్కువగా కొనసాగించే అవకాశం ఉంది అని తెలిపారు. సిగరెట్లు, మద్యం తదితర వ్యసనాలకు దూరంగా ఉండాలి అని కోరారు. ప్రముఖ బ్యాంక్ ఎంప్లాయ్ కె.రమేష్ మాట్లాడుతూ ఖమ్మం నగరంలో ప్రతి నెలా పేదలకు ఉపయోగపడే విధంగా మెడికల్ క్యాంపు నిర్వహించడం గొప్ప విషయం అని కొనియాడారు. తమ కుటుంబ నుంచి ఒక నెలకు సరిపడా మందులకు అయి ఖర్చును అందజేస్తామని హామీ ఇచ్చారు. సీపీఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వాలు సవతి తల్లి ప్రేమ చూపుతున్నారు అని ఆరోపించారు. వచ్చే రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో ఆరోగ్య రంగానికి నిధులు ఎక్కువ కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీ గా వున్న పోస్ట్ లు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పేద, మధ్య తరగతి ప్రజలు ప్రయివేట్ ఆస్పత్రిలో జాయిన్ అయితే వాళ్ల ఆర్థికంగా చాలా సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది అని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైద్యాన్ని బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. ప్రముఖ డాక్టర్లు సి భారవి, పి సుబ్బారావు, జెట్ల రంగారావు, అడపా జయశ్రీ, వినుషా ఆధ్వర్యంలో ఉచితంగా టెస్ట్ లు అనంతరం మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, నాయకులు వై శ్రీనివాసరావు, పి ఝాన్సీ, ఎమ్ సుబ్బారావు , బోడపట్ల సుదర్శన్, జె వెంకన్న బాబు, సీహెచ్ భద్రం, వాసిరెడ్డి వీరభద్రం, పి శివనారాయణ, ఎస్ కె అఫ్జల్, ప్రమీల, విజయలక్ష్మి , సీతా రామశేఖరం తదితరులు పాల్గొన్నారు

## రెండు వారాల్లో 246 డ్రంకన్ డ్రైవ్ కేసులు

**20,30,000 రూపాయల జరిమానా విధించిన కోర్టులు**

**16 మందికి వారం రోజుల పాటు జైలు శిక్ష**

**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 7 (నినాదం):**



నిజామాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో గత నెల 23 నుంచి మార్చి 7వ తేది వరకు 246 డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదైనట్లు పోలీసు కమిషనర్ సాయిచైతన్య తెలిపారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ సమీపాలలో వారి వారి పోలీస్ స్టేషన్ సరిహద్దులలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఫిబ్రవరి 23 నుంచి మార్చి 7వ తేదీ వరకు వాహన తనిఖీలు నిర్వహించగా ఇందులో మొత్తం 246 కేసుల నమోదు చేశారు. వీరికి సంబంధిత కోర్టులలో హాజరుపరచగా 246 మందికి కోర్టులో హాజరుపరచగా వీరికి రూ: 20,30,000 జరిమానా విధించగా, 16 మందికి వారం రోజుల పాటు జైలు శిక్ష విధించినట్లు సీపీ తెలిపారు. ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపరాదని, వాహనాదారులు వాహనానికి సంబంధించినటువంటి పత్రములు సక్రమంగా తమ వద్ద ఉంచుకోవాలని సూచించారు.

# జననం నీవే-గమనం నీవే

**స్పష్టి నీవే-కర్తవు నీవే**
**కర్మం నీవే-ఈ జగత్తు నీవే**
**ప్రతి మహిళా ఒక ప్రేరణ**

**మణుగూరు మార్చి 7(నినాదం):**

యావత్ ప్రపంచంలో మహిళలు మంచి అవలుగా తీర్చిదిద్దటం ప్రకృతి ధర్మం. ప్రతి మహిళలో ఒక ప్రేరణ ఒక ఆప్యాయత ఒక ప్రేమ అనురాగం కలిగి ఉండడమే మహిళలకు దేవుడు వరం. ఆమె సాహసం ధైర్యం ప్రపంచానికి వెలుగునిచ్చేదే మహిళ. ఈ జగత్తులో ప్రతి మానవుడు గుర్తించాల్సిన అత్యంత క్లిష్టమైన సమస్యగా కనబడుతున్న స్త్రీ మూలంగా ఎన్నో లబ్ధి జరుగుతుంది. ఆ మహిళ ఈ లోకానికి అమ్మగా, ప్రేమకు చెల్లిగా, అనురాగానికి అక్కగా, లాలించటమే స్త్రీ కర్తవ్యం అంటే అది వెటకారమే. మహిళలు ప్రసాదించిన వరమే జననం నీవే–ఈ లోకానికి గమ్యం నీవే–సృష్టికి మూలం నీవే,–అందుకు కర్తవ్యం నీవే–దానికి కర్మఫలం నీవే–ఈ జగత్తుకు మూలం నీవే ఆ మహిళే మంచి అవలలుగా అవతరించడం సృష్టి రహస్యం. ప్రపంచవ్యాప్తంగా మహిళలు సామాజికంగా, ఆర్థిక, సామాజిక, సాంస్కృతికంగా రాజకీయ విజయాలను జరుపుకునే కార్యక్రమమే మహిళా దినోత్సవం. మహిళలు అంటే సమానాత్వాన్ని వేగవంతం చేయడానికి మరియు మహిళలు ఎదుర్కొంటున్న సవాలను పరిష్కరించడానికి ఒక ర్యాలీగా ఒక నిర్దేశించిన ప్రదేశంలో సమావేశ పరచడమే ఇందుకు ముఖ్య ఉద్దేశం. మన విప్లవాత్మక మూలాల నుండి మన ఆధునిక కాలపు ప్రపంచ భావం వరకు మహిళల యొక్క చరిత్ర అర్థవంతమైన మార్గాలను అన్వేషించడమే మహిళా దినోత్సవం ప్రత్యేకత. కనులు తెరిచిన నుండి బంధం కోసం బాధ్యత కోసం యావత్తు కుటుంబానికి రక్షణగా ఉండేదే మహిళ. అమ్మంటే భారం కాదు భార్య అంటే బానిస కాదు అనే అర్థానికి స్వస్తి పలికింది కూడా మహిళలే. నేటి రంగంలో ఆధునిక ప్రపంచంలో అనేక రంగాల్లో వివిధ రకాల సంస్థలు ఉద్యోగాల్లో మహిళలే ప్రథమంగా ఉండటం, నేటి మహిళలు సాధించిన విజయానికి నాంది పలుకుతుంది. పుట్టుకతో మొదలై బిడ్డను కంటికి రెప్పలాగా చూసుకునేదే తల్లి ఓ మహిళ. అనురాగానికి ఆప్యాయతకు కలబోసి ప్రేమలు పంచేది అక్క చెల్లి కుటుంబ గౌరవం అత్తింటి గౌరవం కాపాడుతూ సమాజ కోసం పోరాడేదే మహిళ. కష్టాల్లో సుఖాల్లో పాలుపంచుకొని కంటికి రెప్పలా చూసుకునేదే మహిళ ఇంటికి ఇల్లాలు మహిళ, ఇల్లు చూసి ఇల్లాలు చూడాలని సూక్తిని కూడా దక్కించుకుంది మహిళలే. అబ్బురపరిచే నాట్యాలు కోయల పలికే రాగాలు, హంస చేసే నాట్యాలు మహిళలకిసాధ్యం.



# మురుగు నీటి సమస్యకు మోక్షం

## స్పందించిన కౌన్సిలర్ మల్లికార్జున్ గౌడ్



**వికారాబాద్, మార్చి 7(నినాదం):** వికారాబాద్ పట్టణం 31వ వార్డు ఆర్ ఎస్ ఎస్ భవన్ రోడ్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లీకేజీ కారణంగా మురుగునీరు రోడ్డుపైకి చేరి తీవ్ర దుర్వాసన వస్తుండడంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న కౌన్సిలర్ మల్లికార్జున్ గౌడ్ పనులను శనివారం దగ్గరుండి పర్యవేక్షించారు. మున్సిపల్ సిబ్బందితో డ్రైనేజీ పైపుల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగింపజేశారు. పారిశుధ్య పనుల్లో అలసత్వం వహించకుండా, ప్రజల ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సిబ్బందికి సూచించారు, సమస్యను వెంటనే పరిష్కరించిన కౌన్సిలర్‌కు వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# దంత సంరక్షణపై ప్రజలు ప్రత్యేక శ్రద్ధ చూపాలి

## ఉచిత దంత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### సొంటిరెడ్డి పున్నారెడ్డి





**కుత్బుల్లాపూర్, మార్చి 7 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ చిత్తారమ్మ దేవి నగర్ లో ఉన్న శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్లో ఉచిత మెగా దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఉచిత దంత వైద్య శిబిరాన్ని మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ "బి" బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సొంటిరెడ్డి చైతన్య లు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు దంత (సంరక్షణ) ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ఈ ఉచిత డెంటల్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈరోజు నిర్వహించిన మెడికల్ క్యాంప్ లో సుమారు 500 మంది పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# సేవాభావంతో నిర్వహించే కార్యక్రమాలు సమాజానికి మేలు

## మాజీ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి



**మల్కాజిగిరి, మార్చి 7 (నినాదం):** సేవా భావంతో నిర్వహించే కార్యక్రమాలు సమాజానికి ఎంతో మేలు చేస్తాయని వినాయక నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి అన్నారు. శనివారం శ్రీ గంగా చారిటబుల్ ట్రస్టు చైర్మన్ బిర్రు బాల మల్లయ్య ఆధ్వర్యంలో నేరేడ్ మెట్ బస్ స్టాండ్ వద్ద మూడు వందల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వినాయక నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ క్యానం రాజలక్ష్మి పాల్గొని అన్నదాన కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ సేవాభావంతో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం ఎంతో అభినందించదగ్గ విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్వైసర్ సెర్ల అనిల్, సభ్యులు భాస్కర్ రెడ్డి, రాజిరెడ్డి పాల్గొన్నారు.

# వరుసగా నాలుగోసారి వన మహోత్సవ్ అవార్డు

## మంత్రి వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా అవార్డును అందుకున్న ఎం.ఎల్.ఆర్.ఐ.టి చైర్మన్ మర్రి లక్ష్మణ్ రెడ్డి



**మల్కాజిగిరి, మార్చి 7(నినాదం):** పర్యావరణాన్ని కాపాడటం, గ్రీన్ కార్యక్రమాలు నిర్వహించడంలో విశేష కృషి చేస్తున్నందుకు గాను మర్రి లక్ష్మణ్ రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంఎల్ఆర్ఐటి) కు వన్ మహోత్సవ్ అవార్డు 2025 వరుసగా నాలుగో సంవత్సరం లభించింది. హైదరాబాద్‌లో జరిగిన సిఐఐ తెలంగాణ రాష్ట్ర వార్షిక సమావేశం 2025-26 కార్యక్రమంలో కార్మిక, ఉపాధి శాఖ మంత్రి జి. వివేక్ వెంకట స్వామి చేతుల మీదుగా ఈ అవార్డును ఎంఎల్ఆర్ఐటి చైర్మన్ మర్రి లక్ష్మణ్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎన్. ఉదయ్ రంజన్ గౌడ్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్లు నాటడం, ఎంఎల్ఆర్ఐటి కళాశాల క్యాంపస్‌ను పచ్చగా మార్చడం, పర్యావరణంపై అవగాహన కార్యక్రమాలు తరచూ నిర్వహించే సంస్థలకు వన్ మహోత్సవ్ అవార్డు ఇస్తారు. ఎంఎల్ఆర్ఐటి లోని ఎన్ఎస్ఎస్ యూనిట్ ద్వారా విద్యార్థులు, సిబ్బంది పర్యావరణాన్ని కాపాడే కార్యక్రమాల్లో పాల్గొనేలా నిరంతరం ప్రోత్సహిస్తున్న ఎం.ఎల్.ఆర్.ఐ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులను సిబ్బందిని అభినందించారు. అనంతరం ఎంఎల్ఆర్ఐటి కళాశాల వ్యవస్థాపక కార్యదర్శి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వరుస గా నాల్గవ సారి ఈ ఘనత సాధించిన ఎం.ఎల్.ఆర్.ఐ.టి, ఎన్.ఎస్.ఎస్ యూనిట్, విద్యార్థులు, సిబ్బందిని అభినందించారు. ఎం.ఎల్.ఆర్.ఐ.టి ఎప్పుడూ సామాజిక సేవలో, గ్రీన్ ఎనర్జీ కార్యక్రమాల్లో ముందుంటుందని అన్నారు. ఎం.ఎల్.ఆర్.ఐ.టి లో విద్యార్థులకు పర్యావరణాన్ని కాపాడటం ఎంత ముఖ్యమో తరచూ తెలియజేస్తూ ఉంటారని, ప్రతి సంవత్సరం కాలేజి లో చెట్లు నాటే కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో సామాజిక బాధ్యత పెంచుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎం.ఎల్.ఆర్.ఐ.టి డైరెక్టర్ అనుశ్రేయ రెడ్డి, వైస్ చైర్మన్ మర్రి ధీరేన్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ వి. రాధిక దేవి పాల్గొన్నారు.

# ఉద్యమకారుల ఆత్మ గౌరవం కోసం..

# ఎలుగెత్తి నినదించండి





## హలో ఉద్యమకారుడా.. చలో గన్ పార్క్

### టీయూ జేఏసీ రాష్ట్ర నాయకురాలు ధనలక్ష్మి పిలుపు

**జవహర్‌నగర్, మార్చి 7 (నినాదం):** ప్రజాపాలన అంటూనే పేదల ఇళ్లపై ఖమ్మంలో బుల్డోజర్లతో నేలమట్టం చేయడంతో పేదలు రోడ్డున పడ్డారని ఈ రాచరిక పాలన దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశం అయిందని ఉద్యమకారుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకోవడానికి ఈనెల 10వ తేదీన జరిగే మిలీనియం మార్చ్ డేకు ప్రతి ఒక్కరు కదిలి వచ్చి జయప్రదం చేయాలని టి యు జెఏసి రాష్ట్ర నాయకురాలు ధనలక్ష్మి పిలుపునిచ్చారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ అంబేద్కర్ చౌరస్తాలో టియుజెఏసి రాష్ట్ర నాయకురాలు ధనలక్ష్మి ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవాన్ని ఎత్తి పట్టే మిలీనియం మార్చ్ నీ జయప్రదం చేయాలని కోరుతూ శనివారం చలో గన్ పార్క్ గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ధనలక్ష్మి హాజరై మాట్లాడుతూ ఉద్యమకారుల సంక్షేమం పేరుతో కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటుకు సిద్ధపడుతున్న ముసుగు వేషాలను ఎవరు నమ్మవద్దని ప్రజలు ఉద్యమకారులు అప్రమత్తంగా ఉండాలని గుర్తు చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలాంటి బూటకపు మోసాలకు తావు లేకుండా ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలుకు చట్టబద్ధమైన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. వేలాది మంది ఉద్యమకారులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం మిలీనియం మార్చ్ డే ను, తమ పోరాట స్ఫూర్తిని చాటుతూ ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా పాల్గొని గొంతెత్తి నినదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జావేద్, మోనార్ దుర్గాప్రసాద్, సయ్యద్, పెరక సునీత, షేక్షావలి, శంకర్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు మహిళలు కృషి చేయాలి

## కొలను హనుమంత రెడ్డి





**కుత్బుల్లాపూర్, మార్చి 7 (నినాదం):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 283 డివిజన్ గిరి నగర్ ఆదర్శనగర్ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ కోలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నవ జ్యోతి స్కూల్ ప్రిన్సిపల్ ఇంద్ర, డాక్టర్ పద్మావతి, సీనియర్ నర్స్ కార్యం లక్ష్మి పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కొలను హనుమంత రెడ్డి మాట్లాడుతూ మహిళలు సమాజ అభివృద్ధికి కీలకమైన పాత్ర పోషిస్తున్నారని, ప్రతి రంగంలో మహిళలు ముందుండి విజయాలు సాధిస్తున్నారని తెలిపారు. మహిళల సాధికారత కోసం మహిళలందరూ సమన్వయంతో సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అనంతరం రంగారెడ్డి నగర్ డివిజన్ ఆలయంలో నిర్వహించిన హోమ కార్యక్రమంలోని ప్రత్యేక పూజలో పాల్గొని నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, శాంతి సమృద్ధులతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బి. శివకుమార్, మహిళా అధ్యక్షురాలు మాధవి రాణి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అన్నీ రెడ్డి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ తైలం శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు చిన్నమ్మ, డివిజన్ ఉపాధ్యక్షులు కార్యం ప్రకాష్, డివిజన్ మహిళా ఉపాధ్యక్షురాలు లక్ష్మి రెడ్డి, కార్యదర్శి ఎస్. లక్ష్మి, ప్రధాన కార్యదర్శి నీల గుప్తా, భాగ్య, జానకి, భాస్కర్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, ప్రవీణ్ ముదిరాజ్, వెంకటేష్, చంటి తదితరులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

## • మహిళల రక్షణకు ఎస్పీ భరోసా



**వికారాబాద్, మార్చి 7(నినాదం):** నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంధర్భంగా జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐపిఎస్ మహిళకు శుభాకాంక్షలు తెలుపుతూ మహిళా రక్షనపై పలు విషయాలు తెలిపారు. మహిళలకు గౌరవం, సమాన అవకాశాలు లభించే సమాజంలోనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. నేటి తరం మహిళలు విద్య, ఉద్యోగం, వ్యాపారం, క్రీడలు, రాజకీయ రంగాల్లో తమ ప్రతిభను చాటుతూ సమాజ పురోగతిలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఎస్పీ అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో విజయాలు సాధిస్తూ దేశ అభివృద్ధిలో భాగస్వాములు అవుతున్నారని పేర్కొన్నారు. దేశ నిర్మాణంలో మరింత మంది మహిళలు ఆత్మవిశ్వాసం, పట్టుదల మరియు సంకల్పంతో ముందుకు రావాలని ఆమె ఆకాంక్షించారు. మహిళల భద్రత రక్షణ విషయంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. మహిళలపై జరిగే నేరాలను అరికట్టేందుకు జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. అవసరమైనప్పుడు మహిళలు నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని, వారి ఫిర్యాదులను వేగంగా పరిష్కరించేందుకు పోలీస్ శాఖ కట్టుబడి ఉందనిఆమె భరోసా ఇచ్చారు. మహిళల భద్రత కోసం ప్రభుత్వం మరియు పోలీస్ శాఖ అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా యువతలో అవగాహన పెంపొందించేందుకు పాఠశాలలు, కళాశాలలు, గ్రామాల్లో షీ టీమ్, కళ జాత బృందం ద్వారా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. మహిళలు తమ హక్కులు, చట్టాలు, భద్రతకు సంబంధించిన సేవలపై అవగాహన కలిగి ఉండాలని ఆమె సూచించారు. ప్రతి మహిళా తన హక్కులపై అవగాహన పెంపొందించుకుని ధైర్యంగా ముందుకు సాగుతూ తన లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు.

# కేటీఆర్ అంటే ప్రభుత్వానికి భయమా?

## కేటీఆర్ ఫ్లెక్సీలు తొలగించడం కక్ష సాధింపు కాదా!

### బీఆర్ఎస్ నేతలు పుప్పాల భాస్కర్



**కుత్బుల్లాపూర్, మార్చి 7 (నినాదం):** రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా నిర్వహించనున్న ఇఫ్తార్ కార్యక్రమానికి కేటీఆర్ ను ఆహ్వానిస్తూ ఏర్పాటు చేసిన కేటీఆర్ ఫ్లెక్సీలను అధికారులు తొలగించడం కేటీఆర్ అంటే ప్రభుత్వానికి భయమా? అని సూరారం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, ఇతర నేతలు ప్రభుత్వ తీరును ఎండగట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు రాజకీయాలకు పాల్పడుతోందని కుత్బుల్లాపూర్ స్థానిక నాయకులు మండిపడ్డారు. పవిత్ర రంజాన్ వేళలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాజకీయ ద్వేషాన్ని చూపడం దురదృష్టకరమని విమర్శించారు. ఇఫ్తార్ కార్యక్రమం సామరస్యానికి ప్రతీక అని, దానిని కూడా అడ్డుకోవడం సరైంది కాదని హితవు పలికారు. కేటీఆర్ పట్ల ప్రజల్లో ఉన్న ఆదరణను చూసి ప్రభుత్వం భయపడుతోందని వ్యాఖ్యానించారు. ఫ్లెక్సీలు తొలగించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని నాయకులు అభిప్రాయపడ్డారు. ప్రజా కార్యక్రమాలపై ఆంక్షలు విధించడం తగదని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఖరిని వెంటనే మార్చుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి చర్యలను బిఆర్ఎస్ శ్రేణులు తీవ్రంగా ఖండిస్తున్నాయని తెలిపారు. ఇకపై ఇలాంటి అన్యాయాలు పునరావృతం కాకుండా చూడాలని స్థానిక నాయకులు స్పష్టం చేశారు.

# పట్టణ పరిశుభ్రత అందరి బాధ్యత

## మున్సిపల్ వైస్ చైర్మన్ అర్ధ సుధాకర్ రెడ్డి



**వికారాబాద్, మార్చి 7(నినాదం ):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 10,17,23 వార్డుల్లో అవగహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ కార్మికులకు ఘనంగా సన్మానించారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ అర్ధ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యత అన్నారు. ప్రజలు కూడా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని హితవు పలికారు. పట్టణంలో చెత్తను ఎక్కడపడితే అక్కడ రోడ్లపై వేయవద్దని కోరారు. చెత్తను రోడ్ల పైన వెళ్తే ఆరోగ్య సమస్యలు వస్తాయని అన్నారు. ప్రజలు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని అన్నారు. వికారాబాద్ కమిషనర్ విక్రమ్ సింహ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు రోడ్లపై ఎక్కడపడితే అక్కడ చెత్తను వేయవద్దని సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే రోగాలు రావని విషయాన్ని ప్రజలు గుర్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 23 వార్డు కౌన్సిలర్ విశ్వనాథం రాఘవేందర్ కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్, రెడ్యానాయక్ నాయకులు కృష్ణ శానిటరీ పర్యావేక్షకులు మెప్మా వెంకటేష్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

## • ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**కాప్రా, మార్చి 7 (నినాదం) :** మహిళా దినోత్సవంలో భాగంగా నాచారం సర్కిల్ నాచారం డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మేడల మల్లికార్జున్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళ దినోత్సవ వేడుకల్లో పాల్గొని మహిళ సోదరీమణులకు బహుమతులు అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మద్దతు కాదు.. సమానత్వం కావాలి





## గీతం అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో స్పష్టీకరించిన వక్తలు

**అమీన్‌పూర్ (పఠాన్చెరువు), మార్చి 6 (నినాదం):** మండలంలోని మహిళలు సమాజ మద్దతును కాక, పురుషులతో పాటు సమానత్వాన్ని కోరుకుంటున్నట్టు గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయం, హైదరాబాదులో శనివారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో వక్తలు స్పష్టీకరించారు. 'లాభం కోసం ఇవ్వండి' (గివ్ టు గెయిన్) అనే ఇతివృత్తంతో గీతం మహిళా సాధికారత సెల్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్యానెల్ చర్చ జరిగింది. ఇందులో వింగ్ కమాండర్లు-దుండిగల్ ఎయిర్ ఫోర్స్ యూనిట్ నుంచి స్నేహ సింగ్, బేగంపేట ఎయిర్ ఫోర్స్ యూనిట్ నుంచి సహీనా ఖాన్, అరియటిస్ వ్యవస్థాపకురాలు పరిమళ అలమూరి, గీతం పూర్వ విద్యార్థిని-మెర్స్క్ ఇంజనీరింగ్ మేనేజర్ చావలి సుమన వంటి ప్రముఖ వక్తలు పాల్గొన్నారు. చర్చ సందర్భంగా, వింగ్ కమాండర్ స్నేహ సింగ్ మాట్లాడుతూ, మహిళలు తమను సమానంగా చూడాలని, వారి ఆకాంక్షలను నమ్మకంగా కొనసాగించాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. వైమానిక దళంలో చేరాలనే తన నిర్ణయం దృఢ సంకల్పం నుంచి వచ్చిందే తప్ప, ఏదో అవకాశం వచ్చిందని కాదన్నారు. తన కెరీర్ లో లింగ వివక్షను ఎదుర్కొన లేదని, వృత్తిపరంగా తాను రాణించడానికి ఎందరో పురుష మార్గదర్శులు సహకరించినట్టు సుమన తెలిపారు. సాయుధ దళాలలో విజయం సమష్టి కృషి, వృత్తి నైపుణ్యం మీద ఆధారపడి ఉంటాయని, అక్కడి బాధ్యతలు లింగభేదాలను చూడవని వింగ్ కమాండ్ సహీనా ఖాన్ చెప్పారు. విషయ నైపుణ్యం యొక్క ప్రాముఖ్యతను పరిమళ నొక్కి చెబుతూ, జ్ఞానంపై పట్టు గౌరవం, గుర్తింపును పొందుతాయన్నారు. భారతదేశ పురాతన జ్ఞాన వ్యవస్థల నుంచి నేర్చుకోవాలని, అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగించి ఆధునిక సందర్భాలకు అనుగుణంగా వాటిని మార్చుకోవాలని ఆమె విద్యార్థులను ప్రోత్సహించారు. భారత వాయుసేనలో మహిళల అభివృద్ధి చెందుతున్న పాత్ర గురించి స్నేహ మాట్లాడుతూ, ఒకప్పుడు ఈ దళం పురుషాధిక్యంలో ఉన్నప్పటికీ, యుద్ధ పైలెట్లుగా, సీనియర్ నాయకత్వ పదవులతో సహా మహిళలు ఇప్పుడు గణనీయంగా రాణిస్తున్నట్టు తెలిపారు. అంకితభావం, క్రమశిక్షణ, స్థితిస్థాపకత వ్యక్తులు లింగంతో సంబంధం లేకుండా సవాళ్లను అధిగమించడానికి వీలు కల్పిస్తాయని ఆమె వ్యాఖ్యానించారు. ప్రేక్షకుల ప్రశ్నలకు ప్యానెలిస్టులు సమాధానమిస్తూ, ప్రజల దృక్పథాలను అర్థం చేసుకోవడం, సమానత్వాన్ని ప్రోత్సహించడం, స్వీయ-గౌరవ ద్వారా విశ్వాసాన్ని పెంపొందించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. విద్యార్థులు తమ లక్ష్యాలకు బాధ్యత వహించాలని, ఫలితాలను అందించడంపై దృష్టి సారించాలని ప్రోత్సహించారు. సామర్థ్యం, పనితీరు చివరికి విజయాన్ని నిర్వచిస్తాయన్నారు. ఈ సందర్భంగా, గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డి.ఎస్. రావు మాట్లాడుతూ, గీతం నాయకత్వ పాత్రలలో మహిళలకు పెరుగుతున్న ప్రాధాన్యాన్ని గణాంకాలతో సహా వివరించారు. ఈ కార్యక్రమం మహిళా సాధికారత కమిటీ అధ్యక్షురాలు, సీఎస్ఈ ప్రొఫెసర్ డాక్టర్ ప్రీతి పర్వేకర్ పర్యవేక్షణలో నిర్వహించారు. తెలంగాణ ముఖ్యమంత్రి కప్ పికిల్ బాల్ పోటీలలో మూడు బంగారు పతకాలు గెలుచుకున్న బీఆర్క్ తొలి ఏడాది విద్యార్థిని ఆశ్రిత రాజును సత్కరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, అల్పాహార విందుతో వేడుకలు ముగిశాయి.

# వి.ఎస్. ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో నాచారంలో బస్తీ బాట

**కాప్రా, మార్చి 7 (నినాదం) :** టిపిసిసి లేబర్ సెల్ ఉపాధ్యక్షులు వి.ఎస్. ప్రకాష్ రెడ్డి నాచారం డివిజన్ లో బస్తీ బాట కార్యక్రమం నిర్వహించారు. రాంరెడ్డి నగర్ రేణుకా ఎల్లమ్మ గుడి వద్ద అమ్మవారికి కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి కుమ్మర బస్తీ కాలనీ లో గడప గడపకు వెళ్లి ప్రభుత్వ పథకాలు ప్రజలందరికీ అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడం, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం, అర్హులైన వారికి దరఖాస్తు చేయించేందుకు సహాయం, ప్రజలకు అందని పథకాలపై వెంటనే స్పందన. నాచారం ఓల్డ్ విలేజ్ ఎరుకల బస్తీ కాలనీ వాసులను కూడా కలిసి, ప్రభుత్వ పథకాలు అందని వారు దరఖాస్తు చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ రావు, సుధాకర్ రెడ్డి, ఫిరోజ్, అజీమ్, శ్రీనివాస్ రెడ్డి, నరేష్, ఈసుఫ్, బాలు గౌడ్, నాయుడు, ప్రవీణ్, అలాగే మహిళా కాంగ్రెస్ నాయకులు మహిళా అధ్యక్షురాలు ఉమ, మమత, విజయ, శైని, శ్యామల, రాధ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# మహిళల శక్తి సమాజ అభివృద్ధికి పునాది

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకిడే

**కరీంనగర్, మార్చి 7(నినాదం )**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అశ్విని తానాజీ వాకిడే, భారత పరిపాలనా సేవ (ఐఏఎస్) మహిళల పాత్ర సమాజ అభివృద్ధిలో అత్యంత కీలకమని పేర్కొన్నారు. తాను ఈ స్థాయికి చేరుకోవడానికి తన తల్లి ఇచ్చిన ప్రేరణే ప్రధాన కారణమని చెప్పారు.తల్లి చెప్పిన మాటలను క్రమశిక్షణతో పాటించడం వల్ల ముందుగా వైద్యురాలిగా, అనంతరం ఐఏఎస్ అధికారిగా ఎదిగానని తెలిపారు. అమ్మే నా మొదటి గురువు అని ఆమె భావోద్వేగంతో పేర్కొన్నారు. నవోదయ పాఠశాలలో తన విద్యాభ్యాసం ప్రారంభమైందని, తల్లి అందించిన విలువలు మరియు క్రమశిక్షణే జీవితంలో ఉన్నత స్థాయికి తీసుకువచ్చాయని చెప్పారు. తల్లి చదువు లేకపోయినా తనను ప్రోత్సహించి చదివించడంతో ఈ స్థాయికి చేరుకున్నానని తెలిపారు. తల్లి చెప్పిన విలువలను గౌరవంగా పాటించే వారు జీవితంలో తప్పకుండా ముందుకు సాగుతారని అన్నారు. అనంతరం మహిళా ఉద్యోగులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ



సందర్భంగా తెలంగాణ ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ సమితి చైర్మన్, తెలంగాణ ఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి మహిళా దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతాః అనే భారతీయ సంస్కృతి సూక్తిని ఉదహరిస్తూ, స్త్రీలను గౌరవించే చోటే దేవతలు వాసం చేస్తారని చెప్పారు. ఒకప్పుడు మహిళలు అనేక అన్యాయాలు, అవమానాలు ఎదుర్కొన్నారని గుర్తుచేశారు. చిన్నపిల్లలకు పాలివ్వడానికి వెళ్లిన తల్లుల పని గంటలు తగ్గించి జీతాలు కోత పెట్టిన ఘటనలు కూడా జరిగాయని అన్నారు. భ్రూణహత్యలు వంటి దారుణ సంఘటనలు కూడా సమాజంలో చోటుచేసుకున్నాయని తెలిపారు. అయితే మహిళలు చేసిన పోరాటాల ఫలితంగానే నేడు వారికి రక్షణగా అనేక చట్టాలు అమల్లోకి వచ్చాయని చెప్పారు. ప్రసూతి సెలవులు, శిశు సంరక్షణ సెలవులు వంటి ప్రత్యేక సదుపాయాలు ప్రస్తుతం మహిళలకు కల్పిస్తున్నారని వివరించారు. నేటి పరిస్థితుల్లో మహిళలు అటెండర్ స్థాయి నుంచి ఐఏఎస్ వరకు, వైద్యులు, ఇంజినీర్లు, రక్షణ రంగం, పరిపాలన వంటి అన్ని రంగాల్లో పురుషులకు సమానంగా ప్రతిభ చూపుతున్నారని అన్నారు. “శ్రీలు అందులేరు ఇందులేరు అనే సందేహము వలదు ఎందెందు చూసినా అందందు కలరు” అన్నట్లుగా ప్రతి రంగంలో మహిళల ప్రతిభ వెలుగొందుతోందని పేర్కొన్నారు.స్త్రీ కుటుంబంలోనూ, సమాజంలోనూ అనేక బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తుందని కార్యేషు దాసి, కరణేషు మంత్రి, భోజ్యేషు మాతా అనే సూక్తి ద్వారా వివరించారు. కుటుంబ బాధ్యతలతో పాటు ఉద్యోగ బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులను ప్రోత్సహించేందుకు కార్యక్రమాలు నిర్వహించేందుకు అనుమతి ఇచ్చిన జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, ఐఏఎస్ , అలాగే కార్యక్రమానికి హాజరైన అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకిడే కి తెలంగాణ ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ సమితి తరఫున కృతజ్ఞతలు తెలిపారు.చివరిగా ఆయన స్త్రీలను పుట్టనిద్దాం, బ్రతకనిద్దాం, వారికి బంగారు భవిష్యత్తు కల్పిద్దాం” అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి సరస్వతి, సంఘం నాయకులు, వివిధ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు. దాదాపు 300 మంది మహిళా ఉద్యోగులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## మెడికవర్ ఆసుపత్రిలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

### ఆరోగ్య రంగంలో మహిళల సేవలు అమూల్యం డాక్టర్ ఆకుల శైలజ

**కరీంనగర్, మార్చి 7(నినాదం)**

కరీంనగర్‌లోని మెడికవర్ ఆసుపత్రిలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ ఆకుల శైలజ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆసుపత్రి యాజమాన్యం ఆమెను సన్మానించింది.డాక్టర్ ఆకుల శైలజ మాట్లాడుతూ, ఆరోగ్య రంగంలో మహిళల సేవలు అపారమని పేర్కొన్నారు. ఆసుపత్రుల్లో మహిళా వైద్యులు, నర్సులు, సిబ్బంది రోగుల సంరక్షణలో కుటుంబ సభ్యులు చేయలేని సేవలను కూడా ఎంతో నిబద్ధతతో అందిస్తున్నారని తెలిపారు. సమాజానికి ఆదర్శంగా నిలుస్తూ రోగుల ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఆరోగ్య రంగంలో పనిచేస్తున్న మహిళలకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు.మెడికవర్ ఆసుపత్రి కేంద్రాధిపతి గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అనస్తీషియా వైద్యుడు డాక్టర్ వినయ్‌కుమార్, హృదయ వైద్య నిపుణుడు డాక్టర్ అనీష్ పబ్బా, క్రిటికల్ కేర్ నిపుణుడు డాక్టర్ ఉపేందర్ రెడ్డి, అత్యవసర వైద్య నిపుణుడు డాక్టర్ సత్యనారాయణ, న్యూరో శస్త్రచికిత్స నిపుణుడు డాక్టర్ రాజీవ్ రెడ్డి, ప్రసూతి వైద్య నిపుణురాలు డాక్టర్ శ్రీనయన, సూపరింటెండెంట్ డాక్టర్ ప్రియాంకతో పాటు మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, హెచ్ ఆర్ ఈశ్వర్, చంద్ర శేఖర్, మనోజ్, నర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చెత్తను ఆరుబయట వేయకండి..

### విద్యార్థులకు అవగాహన కల్పించిన మున్సిపల్ కమిషనర్

**జమ్మికుంట, మార్చి 7 (నినాదం)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక తీసుకున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అధ్యక్షతన పాఠశాల ఆవరణలోని చెత్తను తొలగించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శనివారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 15, 25 & 26 వార్డులలో పారిశుధ్య కార్మికులతో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి శానిటేషన్, డ్రైనేజ్ పనులు నిర్వహించారు. అనంతరం పలు వార్డులలోని పాఠశాలలో పేరుకుపోయిన పిచ్చి మొక్కలను కమిషనర్ అయాజ్, విద్యార్థులతో కలిసి తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ విద్యార్థులు వాడే పేపర్ కానీ, తినే



ఆహార పదార్థాలు కానీ ఆరుబయట వేయరాదని, చెత్తను ఇష్టానుసారంగా ఆరుబయట వేయడం వల్ల దోమలు, ఈగలు వంటి వాటి అనారోగ్య భారిన పడే అవకాశం ఉందన్నారు. ప్రజలు చెత్తను బయట వేయకుండా నిల్వ చేసి వాహనానికి అందించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, కౌన్సిలర్ మాచర్ల రాజు, శానిటరీ ఇనస్పెక్టర్ మహేష్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీకాంత్ లతో పాటు అధికారులు, సిబ్బంది, మెప్మా అర్పిలు పలువురు పాల్గొన్నారు.

## గజ్వేల్ తహసీల్దార్ ఇళ్లపై అవినీతి నిరోధక శాఖ దాడులు

### కరీంనగర్‌లో మూడు చోట్ల సోదాలు, రూ.4 కోట్లకు పైగా అక్రమ ఆస్తులు వెలుగులోకి

**కరీంనగర్, మార్చి 7(నినాదం )**



సిద్దిపేట జిల్లా గజ్వేల్ తహసీల్దార్ కమటం శ్రవణ్ కుమార్ నివాసాలపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు శనివారం మెరుపు దాడులు నిర్వహించారు. ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయన్న సమాచారంతో కరీంనగర్ నగరంలోని ఆయన నివాసంతో పాటు మరో రెండు చోట్ల సోదాలు చేపట్టారు.మహారాజా బార్ అండ్ రెస్టారెంట్ వెనుక ఉన్న ఇల్లు, ఆర్టీసీ కాలనీలోని మరో నివాసంలో అధికారులు తనిఖీలు నిర్వహించారు. అదేవిధంగా లక్ష్మీనగర్‌లో ఉన్న శ్రవణ్ కుమార్ తండ్రి ఇంటి వద్ద, సోదరి నివాసంలో కూడా సోదాలు కొనసాగినవి.ఈ దాడుల్లో సుమారు రూ.4 కోట్లకు పైగా విలువైన ఆస్తులు బయటపడినట్లు అధికారులు తెలిపారు. వీటిలో రెండు ఇళ్లు, ఒక అపార్టుమెంట్‌లో ఆరు ఫ్లాట్లు, నాలుగు స్థలాలు, రూ.11.90 లక్షల నగదు, కిలోల కొద్దీ బంగారం ఉన్నట్లు గుర్తించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని కాపాడండి

### తహసిల్దార్ కు వినతి పత్రం అందించిన పాపక్కపల్లె గ్రామ పాలకవర్గం

**జమ్మికుంట, మార్చి 7 (నినాదం)**



జమ్మికుంట మండలంలోని పాపక్కపల్లి గ్రామంలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములను కాపాడాలని ఆ గ్రామ పాలకవర్గం శనివారం జమ్మికుంట తహసిల్దార్ వెంకట్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గతంలో ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారి నుండి భూమిని కాపాడాలని ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తహసిల్దారును కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి ఐలయ్య ఉప సర్పంచ్ పుట్ట కొక్కుల రాజు తోపాటు వార్డు సభ్యులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య కార్మికుడి కుటుంబానికి పెండింగ్ వేతనం అందించిన సర్పంచ్

**మల్లాపూర్, మార్చి 07 (నినాదం) :**

గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుడు గుజ్జరి గంగరాజం ఇటీవల మృతి చెందగా, అతనికి రావలసిన పెండింగ్ వేతనాన్ని గ్రామ సర్పంచ్ పెంట సౌజన్య, శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు అందజేశారు. గ్రామాల్లో పారిశుద్ధ్య కార్మికులు గ్రామ పరిశుభ్రత కోసం నిరంతరం సేవలు అందిస్తుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సోమ నాగార్జున రెడ్డి, కొత్తూరి శేఖర్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.



## అల్ఫోర్స్ ఈ టెక్నో స్కూల్లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

### మహిళలు కుటుంబం, సమాజ అభివృద్ధికి ప్రధాన శక్తి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి

**కరీంనగర్, మార్చి 7(నినాదం )**

స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఈ–టెక్నో పాఠశాలలో ముందస్తుగా మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కుటుంబ వ్యవస్థలో మహిళల పాత్ర అత్యంత విశిష్టమైందని తెలిపారు. ప్రేమ, సహనం, త్యాగానికి ప్రతీకలైన మహిళలు కుటుంబ పరిరక్షణతో పాటు సమాజ అభివృద్ధికి కూడా కీలకంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. మహిళలకు గౌరవం, ప్రాధాన్యత ఇవ్వాలనే ఉద్దేశంతోనే మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటామని అన్నారు.నేటి కాలంలో మహిళలు ఉద్యోగాలు, వ్యాపారం, రాజకీయాలు వంటి అనేక రంగాల్లో రాణిస్తూ దేశ ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతున్నారని కొనియాడారు. స్త్రీల పాత్రను సంరక్షిస్తూ వారికి అన్ని విధాల ప్రోత్సాహం అందిస్తే కుటుంబం, సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు. సుధా నారాయణమూర్తి, హర్మన్‌ప్రీత్ కౌర్ వంటి ప్రముఖ మహిళలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు.వేడుకల సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం కృషి చేస్తున్న మహిళా బోధనా, బోధనేతర సిబ్బందిని ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## విద్యతో పాటు కళలకు ప్రాధాన్యం ఇవ్వాలి: డీఈఓ రాము

**ధర్మపురి మార్చి 7 (నినాదం)**

పాఠశాల విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి పాఠ్యవిద్యతో పాటు సాంస్కృతిక , సహపాఠ్య కార్యక్రమాలు కూడా ఎంతో అవసరమని జగిత్యాల జిల్లా విద్యాధికారి, మండల విద్యాధికారి కె. రాము , సీతా లక్ష్మీ అన్నారు . శనివారం ధర్మపురి పట్టణంలోని న్యూ టిటిడి హాల్‌లో ఆంగ్లో వేదిక్ పాఠశాల ఆధ్వర్యంలో సాంస్కృతిక దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జగిత్యాల జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాము మాట్లాడుతూ విద్యతో పాటు ఈ తరహా సహపాఠ్య కార్యక్రమాలు విద్యార్థుల్లో ప్రతిభ, సృజనాత్మకతను వెలికితీస్తాయని అన్నారు. మండల విద్యాశాఖ అధికారి ఎస్. సీతాలక్ష్మి ప్రత్యేక అతిథిగా పాల్గొని విద్యార్థుల కళా నైపుణ్యాన్ని ప్రతిభను అభినందించారు . ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన పలు నృత్యాలు, వివిధ సాంస్కృతిక ప్రదర్శనలలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎస్. దినేష్ తో పాటు పలువురు డైరెక్టర్లు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**జమ్మికుంట, మార్చి 7 (నినాదం)**

ఇల్లందకుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేయుచున్న మహిళ ఉపాధ్యాయులను అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తస్మిన్ నజ్మీన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటున్నాము ప్రపంచంలో మహిళల పాత్ర గణనీయమని సమాజంలో చదువుకున్నటువంటి మహిళలు ఉన్నట్లయితే ఆ ఇల్లు, ఆ గ్రామము, దేశము అభివృద్ధి చెందుతుందని, చదువుకున్నటువంటి మహిళలు ఉన్నట్లయితే ప్రపంచమే ఒక ఆదర్శ ప్రాంతమవుతుందని, ప్రతి మహిళ చదువుకోవాలని, అన్ని విభాగాలలో రాణించాలని, మహిళ ఒక స్త్రీ శక్తిగా మారాలని అప్పడే మన దేశం బాగుపడుతుందని తెలియజేశారు. స్త్రీ లేకపోతే జననం లేదు, స్త్రీ లేకపోతే గమనం లేదు, స్త్రీ లేకపోతే జీవం లేదు, సృష్టిలో శ్రీ పాత్ర ప్రధానమైనదని గుర్తు చేశారు. మహిళలు లేని




సమాజాన్ని మనం ఊహించుకోలేమని మహిళ ఒక తల్లిగా, సోదరిగా, భార్యగా, కుమార్తెగా కుటుంబానికి వెన్నుముకగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు కే. జయప్రకాష్, సిహెచ్. వేణు, కే. సత్యం, కే. శంకర్, ఎం సమ్మిరెడ్డి, ఎం. ఐలయ్య, ఏ. సురేష్, సిహెచ్. రామకృష్ణ, జి. అన్నపూర్ణ, డి. ఉమాదేవి, లావణ్య, వనిత, తిరుమల, స్రవంతి, పరమేశ్వర్, దేవేందర్ మరియు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ప్యాడ్‌ల పంపిణీ

**మల్లాపూర్, మార్చి 7 (నినాదం) :**



మల్లాపూర్ మండలం గొర్రెపల్లి గ్రామానికి చెందిన గెల్లె మల్లేష్ యాదవ్ (ఎన్ఆర్ఐ) ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ప్రోత్సహించలనే ఉద్దేశ్యంతో మండలంలో మొగిలిపేట్ జిల్లా పరిషత్ హై స్కూల్ 10 తరగతి చదువుతున్న 35 మంది విద్యార్థులకు ప్యాడ్స్, పెన్నులను సర్పంచ్ గోల్కొండ కళ –రమేష్ చేతుల మీద పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్, ఉపాధ్యాయులు లింగన్న, రాజరత్నం, కన్నయ్య, రాధ, జ్యోతి, సుమలత, కవిత,డా" అచ్చ సతీష్ కుమార్, శేఖర్ యాదవ్, శివ పాల్గొన్నారు

## అంగన్వాడి సెంటర్ ను సందర్శించిన కౌన్సిలర్ మైస శిరీష రవి

**జమ్మికుంట, మార్చి 7 (నినాదం)**



జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంటలో గల అంగన్వాడి సెంటర్ ను 14 వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ మైస శిరీష రవి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్వాడి సెంటర్లో ఉండే మౌలిక సదుపాయాలను పరిశీలించి చిన్నపిల్లలకు అన్నప్రాసన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పిల్లలు దేవుడితో సమానమని వారిని జాగ్రత్తగా చూడాల్సిన బాధ్యత మనపై ఉందని పిల్లల ఆరోగ్యం కోసం పోషక ఆహారాన్ని అందించాలని తెలిపారు. అనంతరం అంగన్వాడి సెంటర్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని పిల్లలకు ఎలాంటి జబ్బులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం పిల్లలకు కోడిగుడ్లు పౌష్టికాహారం తో పాటు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఎం కవిత ఎంపీపీ ఎస్ స్కూల్ టీచర్ కోమలత ఆశా వర్కర్ పద్మ శంకరమ్మ తో పాటు పలువురు పేరెంట్స్ పాల్గొన్నారు.

## కిండర్ గార్డెన్ గ్రాడ్యుయేషన్ డేలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్

**జమ్మికుంట, మార్చి 7 (నినాదం)**




జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని అబాది జమ్మికుంట సెయింట్ థామస్ పాఠశాల అధ్యాపకుల ఆహ్వానం మేరకు కిందర్ గార్డెన్ గ్రాడ్యుయేషన్ డే లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సెయింట్ థామస్ పాఠశాల ప్రారంభం నుండి చుట్టు పక్కల గ్రామాల పేద పిల్లలకు మంచి నాణ్యమైన విద్య అందించి ఎంతో మంది విద్యార్థినీ విద్యార్థులకు ఉన్నతస్థాయికి వెళ్ళేలా తీర్చిదిద్దిన ఘనత ఈ పాఠశాలకు దక్కుతుందని తెలిపారు. ఈ పాఠశాలలో విద్యను అభ్యసించిన ఎంతోమంది విద్యార్థులు ఉన్నత స్థాయికి వెళ్లారనీ భవిష్యత్తులో మరింత మెరుగైన విద్యాబోధన అందిస్తూ సమాజానికి మంచి పౌరులను అందించాలని ఆయన కోరారు. విద్యార్థులకు సరికొత్త తరహాలో విద్యాబోధన అందిస్తూ వారిలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీస్తూ మెరుగైన సమాజం కోసం మంచి పౌరులుగా వారిని తయారు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ కౌన్సిలర్లు ఎగిత సుజాత అశోక్, మైస శిరీష రవి, చింతల శ్రీనివాస్, పోల్నేని అజయ్ , కొలుగూరి సురేష్ , మంద రాధ.రాజేష్, పోలు దివ్య బిక్షపతి, పోల్నేని శిల్పా వేణు పాఠశాల అధ్యాపకులు చరణ్ తేజ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

### మహిళల అభివృద్ధి సమాజ ప్రగతికి సూచిక కళాశాల చైర్మన్ వి. రవీందర్ రెడ్డి



**కరీంనగర్, మార్చి 7(నినాదం )**

కరీంనగర్‌లోని అల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రతినిధి వి. రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన అధ్యాపకులు, విద్యార్థినులతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా మహిళా అధ్యాపకులను ఘనంగా సత్కరించారు. అనంతరం వి. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, మహిళలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. విద్యార్థినులు మంచి విద్యను అభ్యసించి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి జీవితంలో ఉన్నత స్థానాలను సాధించాలని సూచించారు. మహిళల సామాజిక స్థానం ఆధారంగానే సమాజ ప్రగతిని అంచనా వేయవచ్చని, వారికి సమాన గౌరవం మరియు అవకాశాలు కల్పించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.మహిళల విద్య, ఉపాధి, భద్రత కోసం ప్రభుత్వాలు ప్రత్యేక అవకాశాలు కల్పిస్తూ, పలు చట్టాలను అమలు చేస్తున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా మహిళా సిబ్బంది, విద్యార్థినులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, ఉప ప్రిన్సిపాల్స్, జాతీయ సేవా పథకం కార్యక్రమాధికారులు, అధ్యాపక బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.



## గ్రామ భద్రతకు యువత కృషి... సీసీ కెమెరా ఏర్పాటు

**మల్లాపూర్, మార్చి 07 (నినాదం) :**

గ్రామంలో భద్రతను పెంపొందించేందుకు యువత ముందుకు వచ్చింది. మల్లాపూర్ మండలంలోని కొత్త ధాంరాజ్ పల్లి గ్రామంలో రాపుల్స్ యూత్ ఆధ్వర్యంలో శనివారం సీసీ కెమెరా ఏర్పాటు చేశారు. నూతన సీసీ కెమెరా ను సర్పంచ్ ఎగ్యరపు.లింబాద్రి, ఉప సర్పంచ్ బద్దం.హరీష్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి వంశీధర్ రెడ్డి లు ప్రారంభించారు. ఈ కెమెరా ద్వారా గ్రామంలో జరిగే కార్యకలాపాలను పర్యవేక్షించవచ్చని, యూత్ ఆధ్వర్యంలో సీసీ కెమెరా ఏర్పాటు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ,మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని యూత్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్ష,ఉపాధ్యక్షులు నరేందర్, శ్రీనివాస్,నాయకులు సుధాకర్ రెడ్డి ,ఆదిరెడ్డి, రాజేందర్, రాజ రెడ్డి, మధు, యూత్ సభ్యులు రాకేష్, అన్వర్, తిరుపతి, నర్సయ్య, మహేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలి

### అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన కౌన్సిలర్ ప్రణీత

**జమ్మికుంట, మార్చి 7 (నినాదం)**



అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే పసి పిల్లలకు మెరుగైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని 24వ వార్డు కౌన్సిలర్ మొలుగు ప్రణీత అన్నారు. శనివారం 24వ వార్డులో గల అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన ప్రణీత మాట్లాడుతూ, పిల్లలను మనపై నమ్మకంతో అంగన్వాడి కేంద్రాలకు పంపిస్తున్నారని వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని నిర్వాహకులకు సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఆహారాన్ని పరిశుభ్రంగా పిల్లలకు అందిస్తూ వారి ఆరోగ్య ఎదుగుదలకు సహాయ సహకారాలు అందించాలని సూచించారు. అంగన్వాడి సెంటర్లో సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆమె తెలిపారు. అనంతరం పిల్లలకు అన్నప్రాసన చేసి వారికి కోడిగుడ్లు పాలు అందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ దిడ్డి కోమల తోపాటు ఆర్పి ఏఎన్ఎం తదితరులు పాల్గొన్నారు.

## విద్యారణ్యపురిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి శ్రీకారం

### మూడవ డివిజన్‌లో పారిశుద్ధ్య పనుల ప్రారంభం – డ్రైనేజీ అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**కరీంనగర్, మార్చి 7(నినాదం )**

కరీంనగర్ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నగరంలోని మూడవ డివిజన్ విద్యారణ్యపురి రోడ్ నంబర్ 2లో శనివారం రోజున నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ప్రారంభించారు. కార్యక్రమం రెండవ రోజు సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా ప్రత్యక్ష పారిశుద్ధ్య పనులు చేపట్టారు. అదేవిధంగా డివిజన్‌లో డ్రైనేజీ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, మూడవ డివిజన్ కార్పొరేటర్ సాధినేని లావణ్య మునిందర్, వెల్ఫేర్ సంఘం కమిటీ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# సర్వేకల్ క్యాన్సర్ నివారణకు హెచ్‌పివి టీకా..

## 8న ప్రారంభించనున్న వైద్యారోగ్యశాఖ

## వివరాలు వెల్లడించిన డీఎంహెచ్‌ఓ డా.మధుసుధన్

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** మహిళల్లో ప్రధానంగా వచ్చే సర్వేకల్ క్యాన్సర్ నివారణ లక్ష్యంగా హెచ్ పి వి టీకాను అందించేందుకు ప్రభుత్వం, వైద్యారోగ్యశాఖ కసరత్తు చేస్తోంది, ఈ నేపథ్యంలో టీకాలు వేసేందుకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ మధుసూదన్ సర్వం సిద్ధం చేశారు. గత నెల 28న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కార్యక్రమాన్ని ఆవిష్కరించిన సంగతి తెలిసిందే. ఈ నెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని టీకాలు వేసే కార్యక్రమాన్ని జిల్లాలో ప్రారంభంమించనున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి (100 పడకల ఆసుపత్రి) సిహెచ్ సి మహదేవపూర్, సిహెచ్సి చిట్యాల నందు 14 సంవత్సరాల నుండి 15 ఏళ్ల వయసులోపు బాలికలకు టీకాలు ఇవ్వనున్నారు.

**జిల్లా వ్యాప్తంగా 2400మంది బాలికలు...**
జిల్లా వ్యాప్తంగా అన్ని పీహెచ్సీల పరిధిలో మొత్తం 2400 మంది



బాలికలు ఉన్నట్లు గుర్తించారు. వీరందరికీ ఈ నెల 8 నుంచి హెచ్ పి వి (హ్యూమన్ పాపిలో మా వైరస్) టీకాలు ఇచ్చేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ మేరకు మెడికల్ ఆఫీసర్లతో పాటు సూపర్వైజర్లు ఇతర పారామెడికల్ సిబ్బందితో ఇప్పటికే ఈ టీకా పంపిణీ పై శిక్షణ సైతం పూర్తి చేశారు. గతంలో ఈ టీకా ప్రధాన నగరాల్లోని కార్పొరేట్ దవఖానాలలో మాత్రమే అందుబాటులో ఉండగా ప్రస్తుతం పేద మధ్య తరగతి వర్గాలకు సైతం అందుబాటులోకి రావడం శుభ పరిణామం. హెచ్పివి టీకా తో 95% రక్షణ ఉంటుందని, ప్రపంచవ్యాప్తంగా మహిళల్లో వచ్చే క్యాన్సర్లు 4 శాతం వరకు సర్వైకల్ క్యాన్సర్లే ఉంటున్నాయని సర్వేలు చెబుతున్నాయి.

**క్యాన్సర్ బారిన పడకుండా...**
హెచ్ పి వి వైరస్ దీర్ఘకాలికంగా ఇన్ఫెక్షన్లు కలిగించి క్యాన్సర్ కు దారితీస్తుందని, చిన్న పెద్ద తేడా లేకుండా వస్తుందని డి.ఎమ్ అండ్ హెచ్ ఓ డాక్టర్ మధుసూదన్ తెలిపారు. ముఖ్యంగా చిన్న వయసులో వివాహం జరిగి వ్యక్తిగత పరిశుభ్రత లోపిస్తే ఈ వ్యాధి సోకే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, సర్వేకల్ క్యాన్సర్ నివారణకు హెచ్పివి టీకా 95శాతం వరకు రక్షణ ఇస్తుందని ఆయన తెలిపారు. ఈ టీకాను గర్భిణీలు అలర్జీ ఉన్నవారు ఇప్పటికే హెచ్ పి వి టీకా తీసుకున్న తిరిగి తీసుకోవద్దని ఆయన సూచించారు.

అయితే ప్రస్తుతం ఈ టీకాను నెలరోజుల పాటు స్పెషల్ డ్రైవ్ కింద జిల్లాలోని మూడు ప్రధాన ఆసుపత్రులలో అమలు చేస్తామని, ఆ తర్వాత మరో 60 రోజులపాటు ఎంపిక చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సైతం ఈ టీకాను అందుబాటులో ఉంచుతామన్నారు. 3 నెలల ప్రత్యేక కార్యక్రమం అనంతరం సాధారణ టీకా కార్యక్రమంలో భాగంగా ప్రతి బుధ, శనివారంలో మాత్రమే 14 నుండి 15 ఏళ్లలోపు వయసు గల బాలికలకు ఈ హెచ్‌బివి టీకాను వేస్తారని డాక్టర్ మధుసూదన్ తెలిపారు.

## మున్సిపల్ చైర్ పర్సన్ ప్రగతి శ్రీపాల్ రెడ్డికి సన్మానం



**డోర్నకల్ /మరిపెడ, మార్చి 7 (నినాదం):** పట్టణంలోని అంగన్వాడీ సెంటర్ల బలోపేతానికి కృషి చేస్తామని మరిపెడ మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి అన్నారు.మరిపెడ పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ విసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డిని పట్టణ అంగన్వాడి టీచర్లు ఘనంగా సన్మానించారు.శనివారం చైర్ పర్సన్ స్వగృహంలో ఆమెను మర్యాదపూర్వకంగా కలిసిన అంగన్వాడీ టీచర్లు పట్టణంలోని అంగన్వాడి కేంద్రాల పటిష్టతకు, సమస్యల పరిష్కారానికి నూతన చైర్ పర్సన్ చొరవ చూపాలని కోరారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్య, విద్యాభివృద్ధికి అంగన్వాడీ టీచర్లు,సిబ్బంది చేస్తున్న సేవలు ఎంతో విలువైనవన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి చిన్నారికి అందేలా అంగన్వాడీలు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు బోడ శ్రీమతి, భాషిపంగు లక్ష్మి,శారద, రజని, విజయలక్ష్మి, రేణుక పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనుల పరిశీలన



**కోదాడ,మార్చి 7(నినాదం):** అనంతగిరి మండల కేంద్రంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పథకం పనులను ఎంపీడీవో హరి సింగ్ నాయక్ పరిశీలించారు. పనులు జరుగుతున్న ప్రాంతాలను సందర్శించి కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. కూలీలు పనులను నాణ్యతతో చేయాలని, పనిస్థలంలో భద్రతా నిబంధనలు పాటించాలని సూచించారు.అలాగే ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తాగునీరు, విశ్రాంతి వంటి సౌకర్యాలను వినియోగించుకోవాలని కూలీలకు సూచించారు. పనులు సమయానికి పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు.

## కల్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ



**కమలాపూర్ మార్చి 7 (నినాదం):** కమలాపూర్ మండలంలోని కమలాపూర్, వంగపల్లి, ఉప్పల్ తో పాటుగా పలు గ్రామాలకు చెందిన 60 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులను శనివారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ ,సర్పంచ్ పబ్బు సతీష్, ఉప సర్పంచ్ పుల్ల శ్రీనివాస్,ఆయా గ్రామాల సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డ్ సభ్యులు, లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమాజ నిర్మాణంలో స్త్రీల పాత్ర గొప్పది





## సీనియర్ సివిల్ జడ్జి ఏ. నాగరాజ్

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** కుటుంబ నిర్మాణం, సంక్షేమంలో మహిళల పాత్ర అనిర్వచనీయమని, సమాజ నిర్మాణంలోనూ వారి కృషి చాలా గొప్పదని సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఏ. నాగరాజ్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కాటారం మండలం కేంద్రం ఎల్జి గార్డెన్లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ మహిళ గర్భం దాల్చిన నుండి మరణించే వరకు అనేకమైన కష్టాలు, వివక్షలకు, హింసలకు గురవుతున్నారని, ఆర్థికంగా సామాజికంగా శారీరకంగా వారి సర్వం సమాజ శ్రేయస్సు, కుటుంబ శ్రేయస్సు కోసం అర్పిస్తూ సమాజ అభివృద్ధికి వెన్నెముకల తోడ్పాటు అందిస్తున్నారని కొనియాడారు. మద్యపానం, మత్తు, గంజాయి వంటి దురాలవాట్లను రూపుమాపడానికి మహిళలు తమవంతుగా కృషి చేయాలని సూచించారు. మహిళలకు ఆపద వస్తే జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని భరోసానిచ్చారు. అనంతరం జిల్లా కోర్టులో మహిళా దినోత్సవాన్ని నిర్వహించి మహిళా ఉద్యోగులకు జడ్జి చేతులమీదుగా సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ ప్లీడర్ బొట్ల సుధాకర్, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి. శ్రీనివాస చారి, డి. ఆర్. డి. ఓ. ప్రాజెక్ట్ మేనేజర్ వేణుగోపాల్ రెడ్డి , గైనకాలజిస్ట్ డాక్టర్ ప్రత్యుష రెడ్డి, కాటారం సర్పంచ్ పంతకాని సడవలి, బయ్యారం సర్పంచ్ ఏనుగల లింగయ్య, మద్దెలపెల్లి సర్పంచ్ రవి, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్ పుప్పాల శ్రీనివాస్, కంప అక్షయ, సి.డి. పి. ఓ. ఆర్.రాధిక, న్యాయవాదులు ఆకుల రాము, ఎన్.ప్రశాంత్, అబ్దుల్ కలాం తో పాటుగా, మహిళా సంఘాల సభ్యులు, అంగన్వాడి టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తాం

### డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్



**డోర్నకల్ /మరిపెడ, మార్చి 7 (నినాదం):** మరిపెడ మున్సిపాలిటీ కేంద్రం 9వ వార్డులో దూకుంట్ల నాగమణి వెంకన్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ మరియు మరిపెడ మున్సిపాలిటీ చైర్పర్సన్ విశారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లబ్దిదారులు సొంతింటి కలను నెరవేర్చుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు తాజుద్దీన్, 9వ వార్డు కౌన్సిలర్ నీలా లచ్చిరం,3వ వార్డ్ కౌన్సిల్ రాములు నాయక్,4వ వార్డ్ కౌన్సిలర్ మెరుగు రాము, సీనియర్ నాయకులు బోర గంగయ్య, కారంపొడి ఉపేందర్,అల్వాల్ ఉపేందర్ ప్రజాపతి,బిక్షపతి, దేవరశెట్టి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అడ్వకేట్ టెలికం అడ్వైజరీ కమిటీ (టి ఏ సి)బోర్డు సభ్యుడిగా నీరజ్ ఎన్నిక



**అమరచింత, మార్చి 7, (నినాదం):** అడ్వకేట్ టెలికం అడ్వైజరీ కమిటీ టిఎసి బోర్డు మెంబర్‌గా న్యాయవాది పసుల నీరజ్ ఎన్నికయ్యారు. శనివారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో పసుల నీరజ్ కు నియామక పత్రాన్ని అందజేశారు. నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణకు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డిలకు నీరజ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నర్వ మండల ప్రధాన కార్యదర్శి విజయ్ రామ్ కోశాదికారి నాగన్న గారి యాదవ రెడ్డి వావిల్ల వెంకటేశ్వర రెడ్డి చాకలి బొజ్జన్న బీజేపీ నర్వ మండల మాజీ అధ్యక్షులు శ్రీధర్ శెట్టి మాజీ మండల ప్రధాన కార్యదర్శి రాంపురం నరసింహ, వాసా సతీష్, మున్నూరు శేఖర్ ఉండేకోడ్ బూత్ అధ్యక్షులు రమేష్ ఉంద్యాల శివ, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 9 నుండి జాతీయస్థాయి నాటిక పోటీలు

**మిర్యాలగూడ, మార్చి 7 (నినాదం ):** తెలంగాణ రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ, ఎఫ్.డి.సి. మిర్యాలగూడ సాంస్కృతిక కళాకేంద్రం సంయుక్తంగా నిర్వహిస్తున్న జాతీయస్థాయి పద్య నాటక, సాంఘిక నాటిక పోటీలు, నృత్యోత్సవాలు ఈనెల 9వ తేదీ (సోమవారం) నుంచి ఈనెల 15వ తేదీ (ఆదివారం) వరకు నిర్వహించనున్నట్లు వ్యవస్థాపక అధ్యక్షులు టి రామచంద్రరావు, అధ్యక్షులు పి రామావతారం, ప్రధాన కార్యదర్శి పి కృష్ణమూర్తి, కోశాధికారి పి వెంకటలక్ష్మి నారాయణ శర్మ లు తెలిపారు. శనివారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని నాటక నాటిక పోటీలు నిర్వహించే వేదిక కళాభారతి మినీ రవీంద్ర భారతి ఆడిటోరియం వద్దా ఏర్పాట్లు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతీయస్థాయి పోటీలతోపాటు ప్రతిభ కనబరిచిన



కళాకారులకు "నందిని అవార్డ్స్ 2026" అందజేయనున్నామని తెలిపారు. ఈనెల 9వ తేదీ (సోమవారం) రోజున ఉదయం 10 గంటలకు నృత్యోత్సవాలు, మధ్యాహ్నం 3 గంటలకు కళ్యాణ మండోదరి పద్య నాటకం మహబూబ్ నగర్ జిల్లా నవజ్యోతి కళామండలి జడ్చర్ల వారిచే ప్రదర్శించబడుతుందన్నారు. మార్చి 15 తారీకు రాత్రి 7:00 గంటలకు ముగింపు సభ బహుమతుల ప్రధానోత్సవంతో పాటు నందిని అవార్డ్స్ 2026 ఉత్తమ కళాకారులకు బహుకరించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రేక్షకులు వేలాది సంఖ్యలో పాల్గొని నాటక, నాటిక పోటీలు జయప్రదం చేయాలని వారు కోరారు.

# పారిశుద్ధ్యం మెరుగుపరిచేందుకు చర్యలు

## చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ

**మిర్యాలగూడ, మార్చి 7 (నినాదం ):** మిర్యాలగూడ పట్టణంలోని 43వ వార్డు పరిధిలోగల బ్రిడ్జి కి రోడ్డు సౌకర్యంకల్పించడంతోపాటు వార్డులో పారిశుద్ధ్యం మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ అధికారులను ఆదేశించారు. శనివారం పట్టణంలోని 43వ వార్డు కౌన్సిలర్ షబానా అయూబ్ తో కలిసి చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అనే కార్యక్రమంలో భాగంగా విస్తృత పర్యటన చేశారు. 43 సీతారాంపురం వార్డు నుంచి బంగారుగడ్డ వార్డులకు రవాణా సౌకర్యం కల్పించేందుకు రోడ్డు సౌకర్యం కల్పించాలని కౌన్సిలర్ షబానా అయుబ్ కోరగా స్పందించిన చైర్ పర్సన్ త్వరితగతిన రోడ్డు సౌకర్యంకల్పించాలన్నారు.అన్ని వీధులు తిరిగి సమస్యలుతెలుసుకున్నారు. వార్డులో ప్రధానంగా నెలకొన్న రోడ్లు, డ్రైనేజీ వీధి దీపాల సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ ప్రధానంగా పారిశుధ్యం మెరుగుపరిచే విధంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. మురికి కాలువలు వెంటనే నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పెన్షన్ వస్తుందా.. ఉచిత కరెంటు అందుతుందా సన్న బియ్యం తీసుకుంటున్నారా. సంక్షేమ అభివృద్ధి పథకాల



లబ్ధిదారులతో ముచ్చటించారు. ఏ సమస్య వచ్చినా కౌన్సిలర్ దృష్టికి తీసుకురావాలని వెంటనే పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సుమారు రెండు గంటల పాటు వార్డులో కలియ తిరిగారు ఈ కార్యక్రమంలో 42 వ వార్డు కౌన్సిలర్ చంద్రకళ, కాంగ్రెస్ నాయకులు అబ్దుల్లా, మున్సిపల్ అధికారులు నవీన్, వెంకటరమణ, వార్డు ఆఫీసర్ ఎల్లయ్య, స్థానికులు రియాజ్, అవేజ్, నిసార్ పాషా, విజయ్,మన్సూర్, స్వామి, శ్రీను, హాసన్, జంగయ్య, రాము, తదితరులు ఉన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**మిర్యాలగూడ, మార్చి 7 (నినాదం ):** మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం కళాశాలలో శనివారం మండలంలోని సిత్యాతండ గ్రామపంచాయతీ పరిధిలోని పుచ్చకాయల గూడెం గ్రామానికి చెందిన మాద్గుల యాదగిరి ఆర్థిక సహకారంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేజీబీవీ ప్రత్యేక అధికారి సునీత, తహశీల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ రమణశ్రీ , ధరణి కంప్యూటర్ ఆపరేటర్ షేక్ షమీనా తో పాటు కేజీబీవీ పాఠశాల కళాశాల ఉపాధ్యాయులు, సిబ్బందిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం కేజీబీవీ ప్రత్యేక అధికారి సునీత మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మహిళల హక్కులు, సమానత్వం, సామాజిక న్యాయం కోసం పోరాటం చేస్తున్న ప్రతి ఒక్కరికి మార్చి 8 ఒక ముఖ్యమైనసందర్భమన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8 1908లో న్యూయార్క్‌లో జరిగిన మహిళా సమ్మె నుండి ఉద్భవించిందని. 1911లో డెన్మార్క్‌లో మొదటిసారిగా మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నారన్నారు. 1975లో ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని అధికారికంగా గుర్తించిందని ,ప్రతి సంవత్సరం, ఈ దినోత్సవం ఒక నిర్దిష్ట ఇథమ్‌తో జరుపుకుంటారని,ఉదాహరణకు, 2026 ఇథమ్ "డిజిటల్ తరంలో మహిళల పాత్ర" అని భావిస్తున్నారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమాన్ని



ఘనంగా నిర్వహించేందుకు తోడ్పాటు అందించిన మాద్గుల యాదగిరి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం కళాశాల ఉపాధ్యాయులు సిబ్బంది సబిత నాగలక్ష్మి శిరీష పార్వతి దేవి కవిత శ్వేత మున్నీసా బేగం శ్రీదేవి లలిత షాహిన్ ఫాతిమా రమణమ్మ చంద్రిక శైలజ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు



**అల్వాల్, మార్చి 7( నినాదం):** అల్వాల్ మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే కనకారెడ్డి నివాసంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మరియు సతీమణి మమత రాజశేఖర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు పంపిణీ...

**కోదాడ,మార్చి 7(నినాదం):** అనంతగిరి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు స్థానిక ఎస్సై నవీన్ కుమార్ పరీక్షా ప్యాడ్లను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ, విద్యార్థులు ఏటువంటి భయాందోళన లేకుండా పరీక్షలను స్వేచ్ఛగా రాయాలని సూచించారు. చదువులో మెరుగైన ఫలితాలు సాధించే విద్యార్థులకు తప్పనిసరిగా ప్రోత్సాహకం ఉంటుందని ఎస్సై గుర్తు చేశారు.



## ఘనంగా విజయ్ కుమార్ జన్మదిన వేడుకలు



**సూర్యాపేట ప్రతినిధి, మార్చి 7( నినాదం) :** సూర్యాపేట బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు అంతటి విజయ్ కుమార్ జన్మదిన వేడుకలను సూర్యాపేట పట్టణంలో ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం వాణిజ్య భవన్ సెంటర్ వద్ద కూలి పనులకు వెళ్లే వారికి అల్పాహారం పంపిణీ చేశారు. అంతటి విజయకుమార్ జువెలరీ షాపులో జన్మదినం సందర్భంగా పలువురు పట్టణ జ్యువెలరీ మర్చంట్స్ హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు... అంతటి విజయకుమార్ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వ్యాపారులు కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. స్వీట్లు పంపిణీ చేశారు. తన జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన జువెలరీ మర్చంట్ అసోసియేషన్ వ్యాపారులకు, మరియు ప్రముఖులకు అందరికి అంతటి విజయకుమార్ ధన్యవాదాలు తెలియజేశారు

# ఘనంగా మహిళా దినోత్సవం

**అమరచింత, మార్చి 7, (నినాదం):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలో శనివారం మహిళా దినోత్సవం మున్సిపల్ అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ హోదాల్లో ఉన్న, వివిధ రంగాలలో రాణిస్తున్న మహిళలు హాజరయ్యారు. మున్సిపల్ చైర్ పర్సన్ జింక సువర్ణ రవి, వైస్ చైర్మన్ రాధా అరుణ్ కుమార్ సమక్షంలో మహిళలు మహిళా సాధికారత గురించి ప్రసంగించారు. ఎస్సై స్వాతి, డాక్టర్ జానకి మాట్లాడుతూ ప్రతి మహిళ విద్యావంతురాలు అయినప్పుడే కుటుంబంతో పాటు సమాజం బాగుపడుతుందన్నారు. మహిళ ఇంటికి పెద్దగా ఉండి పిల్లల పట్ల అనుక్షణం జాగ్రత్తగా ఉండి నేరాల కట్టడికి కృషి చేయాలని ఎస్ఐ స్వాతి అన్నారు. అనంతరం భారీ కేకును కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు ఒకరినొకరు తెలుపుకున్నారు. వివిధ రంగాలలో రాణిస్తున్న మహిళలకు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది శాలువా పూలమాలతో ఘనంగా సన్మానం




జరిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నదీమ్, ప్రత్యేక అధికారి రాంజీరామ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, కౌన్సిలర్లు, మెప్మా జిల్లా కోఆర్డినేటర్ యువరాజు, మేనేజర్ యూసుఫ్, ఆనంద్, రవి నాయక్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## • ప్రిన్సిపల్ వెంకటేషులు

**సూర్యాపేట ప్రతినిధి మార్చి 7 (నినాదం) :** ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ వి. వెంకటేశులు అన్నారు .శనివారం ప్రజా పరిపాలనలో భాగంగా కళాశాల పరిసర ప్రాంతాలను ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశుభ్రతను వ్యక్తిగత బాధ్యతగా భావించి తమ పరిసరాలను శుభ్రపరచడంలో ముందుండాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ,ఎన్ సి సి వాలంటీర్లు అధ్యాపకులు విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకే హెల్త్ సెంటర్లు

**26 లక్షల రూపాయలతో నూతన భవన నిర్మాణం**

**రెండు సంవత్సరాల కాలంలో కోటి**

**40 లక్షల రూపాయల పనులు పూర్తి**

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**





**సుల్తానాబాద్, మార్చి7 (నినాదం):**ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకే హెల్త్ సెంటర్ల నిర్మాణాలు చేపట్టామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు స్ప ష్టం చేశారు.సుల్తానాబాద్ మండలంలోని అల్లి పూర్ గ్రామంలో శనివారం రోజున 30 లక్షల రూ పాయల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాల కు భూమి పూజ శంకుస్థాపనలు, 26.50 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక హెల్త్ సెంటర్ను స్థానిక సర్పంచ్ కోదాటి సాయికిర ణ్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడు తూ,గడిచిన కాలంలో గ్రామాలను ప ట్టించుకున్న నాథుడే లేడని ఎన్నికల సమయం లో తాను ఇంటింటికి కాంగ్రెస్ గడప గడప కు విజ్ఞన్న అని నినాదం లో భాగంగా గ్రామాలలో పర్యటించి నప్పుడు గ్రామాలు అస్తవ్యస్తంగా ఉన్నాయని వాటిని తాను స్వయంగా పరిశీలించి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఒక్కొ క్కటిగా నెరవేరుస్తూ వస్తున్నారని అన్నారు. రేగడి మద్దికుంట, అల్లిపూర్, మియాపూర్ గ్రామాల ప్రజలకు సౌకర్యంతంగా ఉండేందుకు 26.50 లక్షల రూపాయలతో హెల్త్ సెంటర్ తోపాటు గ తంలో నిధులు సరిపోక నిరుపయోగంగా ఉన్న సెంటర్ సైతం 6.50 లక్షల రూపాయలతో పు రాతన హెల్త్ సెంటర్ ను బాగు పరిచామని గడి చిన రెండు సంవత్సరాల కాలంలో కోటి 40 లక్షల రూపాయలతో అల్లిపూర్ గ్రామంలో వివిధ అ భివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించామ న్నారు. సుల్తానాబాద్ మండలంలోని అల్లిపూర్ గ్రామంలో ఎన్ ఆర్ ఈ జీ ఎస్ ద్వారా మరో 20 లక్షల రూపాయల రోడ్ల నిర్మాణం త్వర లోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితిలో రాజి పడేది లేదని ఎవరిని ఉపేక్షించేది లేదని అన్నారు. రానున్న మూడు సంవత్సరాల కాలంలో ప్రజలకు ఏ స మస్యలు లేకుండా పరిష్కరించడమే ధ్యేయంగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రా వు,గ్రామ సర్పంచ్ కోదాటి సాయికిరణ్ వార్డు సభ్యులు పలు గ్రామాల సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు, దామోదర్ రావు, సాయిరి మ హేందర్, చిలుక సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### దాసోహం కుటుంబాన్ని పరామర్శించిన

## బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు



**సుల్తానాబాద్,మార్చి 07 (నినాదం):**పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణ కార్పెంటర్ అ సోసియేషన్ అధ్యక్షులు దాసోహం వెంకటేశ్వర్లు తల్లి దాసోహం సరోజన ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను కలిసి ప రామర్శించి, చిత్ర పటానికి పూలమాలవేసి నివాళి అర్పించి,తన ప్రగాఢ సానుభూతి తెలిపి, వారి కు టుంబ సభ్యులను ఓదార్చిన బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్. ఈ కా ర్యక్రమంలో మంచిర్యాల జిల్లా మీడియా కన్వీనర్ పల్లి రాకేష్, దాసోహం శ్రీనివాస్, దాసోహం అని ల్,దాసోహం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై చేరిన డ్రైనేజీ నీరు

**స్థానికుల సమాచారంతో వెంటనే స్పందించిన కౌన్సిలర్ ఎల్లంకి**



**మంథని టౌన్ మార్చి7 (నినాదం) :** మంథని మున్సిపాలిటీ 13వ వార్డులో ని బతుకమ్మ చౌరస్తాలో డ్రైనేజీ కాలువ కూడుకు పోయి మురుగు నీరు రోడ్డుపై చేరడంతో దుర్వాసన వెదజల్లుతుంది దీంతో స్థానిక ప్రజలు నూతన కౌన్సిలర్ ఎల్లంకి వంశీకి సమాచారం ఇవ్వగా తక్షణమే స్పందించి అక్కడికి చేరుకొని మున్సిపల్ కార్మికులతో డ్రైనేజీని శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ వార్డులో త్రాగునీరు, డ్రైనేజీ వంటి ఏ సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే సత్వరమే పరిష్కార మార్గం వైపు అడుగులు వేస్తామని వార్డు ప్రజలు ఎప్పుడైనా సంకోచం లేకుండా నన్ను కలవచ్చని ఆయన తెలిపారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహాయ సహకారాలతో వార్డును అభివృద్ధి వైపు నడిపిస్తానని ఆయన వార్డు ప్రజలకు తెలిపారు.

## అభివృద్దే ప్రధాన ధ్యేయం

**ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు**



**మంచిర్యాల, మార్చి 7(నినాదం):**
అభివృద్ధే ప్రధాన ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పేర్కొన్నారు. శనివారం ప్రజాపాలనా ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 30, 16, 53 డివిజన్లో పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నాడు. వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ ద్వార సమస్యలు తెలియజేసి పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజాపాలనా ప్రగతి ప్రణాళిక 99 రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రధానంగా చెత్త, వ్యర్థాలను తొలిగించడం జరుగుతుందన్నారు. రహదారులు స్వీపింగ్, పాగింగ్, ఖాళీ స్థలాలు శు భ్రపరచడం, గుంతల మరమ్మతులు, తాగునీటి పైపు లీకేజీ పనులు వంటి కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఎక్కడైతే రోడ్లు, డ్రైనేజీలు అవసరమైన వాటిని గుర్తించి పరష్కరించడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. వేసవిలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. వర్షాకాలంలో నివాసాల్లో నీరు రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. విద్యుత్తు దీపాలు, స్తంబాలు అవసరం ఉన్నచోటు ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ మేయర్ ధర్ని మధూకర్, డిప్యూటీ మేయర్ రమ్య, కమిషనర్ అన్వేష్, కార్పొరేటర్ కర్రె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు






**మంథని టౌన్ మార్చి7 (నినాదం):** మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఐక్యూఏసి, మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో శనివారం ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ పరిషయ్య మాట్లాడుతూ మానవ మనుగడలో మహిళల పాత్ర అద్వితీయమైనదని స్త్రీ లేనిదే జననం లేదని మహిళలను గౌరవించడం అంటే మనను మనం గౌరవించుకోవడం అని, స్త్రీలు ఎక్కడైతే గౌరవించ బడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని అందుకని స్త్రీల పట్ల గౌరవంగా ఉంటూ వారికి అన్ని రంగాలలో సమాన అవకాశాలు కల్పించినట్లయితే ఆకాశమే హద్దుగా గుర్తింపు పొందుతారని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంథని సబ్ ట్రెజరీ అధికారి వారుగంటి అరుణ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా భాగస్వాములవుతూ ముందుకెళ్తున్నారని విద్యార్థిని లంతా ఉన్నత ఆశయాలతో చదివి గొప్ప గొప్ప ఉద్యోగాలు పొంది సమాజ సేవలో పురుషులతో సమానంగా తమ వంతు సేవ చేయాలని కోరారు. అనంతరం కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ,సిబ్బంది, విద్యార్థినులు కలిసి ముఖ్య అతిథులను,మహిళా అధ్యాపకులను శాలువాతో సత్కరించి మెమెంటోలు ప్రధానం చేసి గౌరవించారు. అలాగే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక రెండో రోజు కార్యక్రమంలో భాగంగా కళాశాల భవన స్లాబు సజ్జల పైన పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తొలగించి శుభ్రపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐక్యూ ఏసీ కో ఆర్డినేటర్ కృష్ణ , ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్. లక్ష్మీనారాయణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ సతీష్, అధ్యాపకులు అమర్నాథ్, ముకుందం, ఫర్జానా, మానస, రజిత, శేఖర్, శ్రీధర్ , బోధనేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలే సమాజానికి మార్గదర్శులు...!!

**అంతర్గాం ఎమ్మార్వో తూము రవీందర్ పటేల్**

**అంతర్గాం ఎమ్మార్వో కార్యాలయం లో ఘనంగా**

**మహిళా దినోత్సవ వేడుకలు**



**గోదావరిఖని మార్చి 7 (నినాదం):**మహిళల అభివృద్ధి లేకుం డా సమాజ ప్రగతి సాధ్యం కాదని, మహిళలకు సమాన గౌరవం మరియు అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత అందరిదని అంతర్గాం ఎమ్మార్వో తూము రవీందర్ పటేల్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించు కొని పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం, అంతర్గాం ఎమ్మార్వో తూము రవీందర్ పటేల్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయ ఆవరణలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణ పండుగ వాతావరణంలో కళకళలాడింది. మహిళల ప్రతిభను ప్రోత్సహించే ఉద్దేశంతో పలు రకాల ఆటల పోటీలు నిర్వహించారు.ఈ పోటీలలో కార్యాలయ మహిళా సిబ్బందితో పాటు స్థానిక మహిళలు, విలేకరులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పాటల పోటీలు, వినోదాత్మక ఆటల పోటీలు నిర్వహించడంతో కార్యక్రమం మరింత ఉత్సాహభరితంగా సాగింది. విజయం సాధించిన వారికి బహుమతులు అందజేసి ప్రోత్సహించారు.ఈ సందర్భంగా మహిళలను ప్రత్యేకంగా సన్మానించి వారి కృషిని కొనియాడారు. సమాజంలో మహిళలు పోషిస్తున్న పాత్రను గుర్తించి వారికి శాలువా కప్పి సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మార్వో తూము రవీందర్ పటేల్ మాట్లాడుతూ మహిళలు కుటుంబానికి మాత్రమే కాకుండా సమాజ నిర్మాణానికి కూడా బలమైన పునాది అని అన్నారు. నేటి కాలంలో మహిళలు విద్య, ఉద్యోగం, వ్యాపారం, రాజకీయాలు వంటి అన్ని రంగాలలో అద్భుత విజయాలు సాధిస్తూ దేశాభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. మహిళల శక్తి, ప్రతిభను గుర్తించి వారికి మరింత ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.మహిళలకు గౌరవం ఇవ్వడం, వారి అభివృద్ధికి సహకరించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. మహిళా దినోత్సవం వంటి కార్యక్రమాలు మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో ఎంతో దోహదం చేస్తాయని తెలిపారు.కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ఏకాంబరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, టిటిఎస్, మల్యాల తిరుపతి డిటి ఆ తాసిల్దార్, శైలజ ఎంపీఎస్ఓ, వంగూరు త్రివేణి సీనియర్ సహాయకులు , గిరిధవర్లు రమేష్, శ్రీమన్, జిపిఓలు పోషాలు, సుమలత, శంకర్, రాజ్ కుమార్, శ్రీనివాస్, వినోద, పుష్పలత, శ్రీనివాస్ జూనియర్ సహాయకులు తాసిల్దార్ కార్యాలయం, ఆశ వర్కర్లు మరియు ఏఎన్ఎంలు, ఉపాధ్యాయినీలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టిటిఎస్ అంతర్గం రమేష్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రామిక మహిళల హక్కుల కోసం ఉద్యమాలు నిర్మిద్దాం

**ప్రగతి శీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి బుచ్చమ్మ**

**అంతర్జాతీయ మహిళా**

**దినోత్సవ వాల్ పోస్టర్ల ఆవిష్కరణ**



**యైటింక్లయిన్ కాలనీ, మార్చి7, (నినాదం):**అంతర్జాతీయ మహిళా దినోత్సవం స్ఫూర్తితో మహిళల హక్కుల కోసం ఉద్యమాలు నిర్మిద్దామని ప్రగతిశీల మహిళా జిల్లా కార్యదర్శి డి. బుచ్చమ్మ అన్నారు. ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శ్రామిక మహిళల ఉపాధి పై దాడికి వ్యతిరేకంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించ నున్నట్లు తెలిపారు. ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఐ.ఎఫ్.టి.యు ఆఫీసులో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వాల్ పోస్టర్ లను ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా బుచ్చమ్మ మాట్లాడుతూ.. భారత దేశానికి స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు గడుస్తున్న మహిళలపై అన్ని ఇంటా, బయట, పని ప్రదేశాలలో అనేక విధాలుగా అవమానాలకు వేధింపులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మతోన్మాద బిజెపి ఆర్ఎస్ఎస్, మను వాద భావజాలాలను మహిళల పై రుద్దతూ వంటింటికి పరిమితం చేస్తున్నారని, మహిళల పై దాడులు, మానభంగాలు, యాసిడ్ దాడులు, చిన్నపిల్లలు, వృద్ధులపై అత్యాచారాలు, హత్యలు నిత్యం జరుగుతున్న ప్రభుత్వాలు పట్టించుకోవటం లేదని, మహిళలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు.పోరాడి సాధించుకున్న హక్కులను, చట్టాలను నేటి పాలకులు అమలు చేయకుండా తుంగలో తొక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడిచి నూతన పథకం తేవడం ద్వారా పని కల్పించే బాధ్యత నుండి తప్పుకోవాలని నిర్ణయించుకుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తన వాటాను 60 శాతానికి తగ్గించుకొని పేద మహిళలకు పని కల్పించకుండా చట్టాన్ని తయారు చేసిందనన్నారు. మహిళల ఉపాధి అవకాశాలను దెబ్బతీసే నూతన పథకాన్ని రద్దు చేసి పాత పథకాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో హామీ ఇచ్చిన మహిళల జీవన భృతిని, ఉద్యోగాల కల్పన, నిరుద్యోగ భృతి మిగతా హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలని కోరారు. శ్రామిక మహిళల ఉపాధి రక్షణ చట్టాల అమలకై సమాజంలో మహిళలందరూ ఐక్యమై పోరాటాలలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యూ జిల్లా నాయకులు ఈ.మేరీ, జే.నిర్మల, బండ పద్మ, 8వ కాలని పట్టణ అధ్యక్షురాలు కుందారపు శారద, నాయకురాలు యు.పద్మ, ఎం.లక్ష్మి, రాజమణి, దురుశ లత, బాధ అనసూర్య, పి.సమ్మక్క, ఓ.వెంకటమ్మ, స్వరూప, గుండు పద్మ, దుర్గం లక్ష్మి, కె.లావణ్య, బి.భవాని, లక్ష్మి స్వరూప, మండల మణెమ్మ, భాగ్యలక్ష్మి ,అంజలి తదితరులు పాల్గొన్నారు.

## ఎద్దు ఏడ్చిన ఎవుసం బి రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదు

**రైతు పోరుబాట కార్యక్రమంలో బి జె ఎల్ పి నేత ఎమ్మెల్యే**

**ఏలేటి మహేశ్వర్ రెడ్డి,**

**ముధోల్ శాసన సభ్యులు పవార్ రామారావు పటేల్**

**నిర్మల్ ప్రతినిధి, (ఆదిలాబాద్/నిర్మల్) మార్చి 07.(నినాదం):** రైతులను అన్నీ విధాల ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ , ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర రెడ్డి ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండల కేంద్రంలో నిర్వ హించిన రైతు పోరు బాట కార్యక్రమంలో అన్నారు. ఎన్నికలకు ముందు అనేక హామీలు ఇచ్చి, వాటిని నీరుగార్చే ప్రయత్నం చేస్తు న్నారని మండిపడ్డారు. వరంగల్ డిక్లరేషన్ లో సైతం రైతులకు ఇచ్చిన అనేక హామీలు ఈ ప్రభుత్వం అమలు చేయడం లేదని అన్నా రు. వెంటనే ఈ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా డబ్బులు విడుదల చేయాలని, రూ. 2 లక్షల రుణమాఫీ ప్రతీ రైతుకు చేయాలని, ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన ఇన్సూరెన్స్ పథకాన్ని రాష్ట్రం లో అమలు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా రైతు పోరుబాట కార్యక్రమం ద్వారా ప్రతీ గ్రామంలోని రైతులను నుండి దరఖాస్తులు సేకరించి రానున్న అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీస్తామని అన్నారు. రైతుల ఖాతాలో వేయాల్సిన 9 వేల కోట్లను కాంట్రాక్టర్ల కు చెల్లించి వారి ద్వారా వచ్చే కమీషన్లు రాహుల్ గాంధీకి ముట్టచెప్పేందుకే రైతులకు రైతు భరోసా వేయలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన బి ప్రగతి నివేదిక కార్యక్రమాలకు గ్రామాల్లో ప్రజల్లోకి వెళ్ళే దమ్ము కాంగ్రెస్ ఎమ్మెల్యే లకు లేదు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు పర్చకుండా అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందన్నారు.. ప్రజా పాలన ద్వారా గతంలో ఎన్ని దరఖాస్తులు వచ్చాయి వాటిలో ఎన్ని నెరవేర్చారు చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేఎల్పీ నేత నిర్మల్



ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి, ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, నిజామాబాద్ ఎమ్మెల్యే సూర్యనారాయణ, రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు బస్వపురం లక్ష్మీ నర్సయ్య, జిల్లా, మండల అధ్యక్షులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక

**స్పెషలిస్ట్ ఆరోగ్య సేవలు ప్రజలు సద్వినియోగ చేసుకోవాలి**

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి**



**పెద్దపల్లి రూరల్, మార్చి7 (నినాదం) :**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 100 రోజుల కార్యక్రమం లో భాగంగా 6.3.2026 నుండి ఆరోగ్య శాఖ ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్పెషలిస్ట్ ఆరోగ్య సేవలు రోజు ఒక ఆరోగ్య కేంద్రములో నిర్వహించు చున్నాము అని,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.కె.ప్రమోద్ కుమార్ అన్నారు.అనంతరం గైనకాలజీ,పీడియాట్రిక్,ఆర్థోపెడిక్, ఆప్తల్మోలజి,జనరల్ మెడిసిన్, డెంటల్ స్పెషలిస్ట్ సేవలు అందించడం జరుగుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమం లోని స్పెషలిస్ట్ సేవలను సమీప ఆరోగ్య కేంద్రం లో నిర్వహించినపుడు ప్రజలు సద్వినియోగం చేసు కావాలని కోరారు. స్పెషలిస్ట్ ఆరోగ్య శిబిరాల షెడ్యూల్ మార్చి 6 న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాఘవాపూర్,7న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఓదల,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అడ్డగుంటపల్లి,9 న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అల్లురు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పుట్నూర్,10 న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జనగాం పట్టాన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 5 ఇన్ఇంక్లిన్,11న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాగినేడు,పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లక్ష్మీపూర్,12న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పెద్దపల్లి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రామగుండం ,13న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రామగుండం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శ్రీరాంపూర్,14న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అంతర్గం,16న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బసంత్ నగర్,17న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బేగంపేట్, 18న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎలిగేడు,20న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గద్దలపల్లి,23న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గర్రెపల్లి,24న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జూలపల్లి,25న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కామాన్ పూర్,26 న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కొలనూర్,28న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కూనారం,30 న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మేడారం,31న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముత్తారం.

### అక్రమంగా ఇసుక రవాణా

## చేస్తున్న పది లారీలు పట్టివేత

**ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు**





**చెన్నూరు మార్చి7 (నినాదం) :** చెన్నూర్ మండలంలోని ఇసుక క్వారీ నుండి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఆన్లైన్ డెలివరీ ఆర్డర్ తీసుకొని నిర్ణీత గడువు ముగిసిన తర్వాత తదుపరి రోజు తేదీ:05.03.2026 రోజున దొంగ చాటుగా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న 10 లారీలు మరియు పదిమంది లారీ డ్రైవర్ల మీద కేసు నమోదు చేసిన జైపూర్ పోలీసులు ఈ లారీలు నిర్ణీత తేదీ డెలివరీ అడ్రస్ వద్దకు ఇసుకను సరఫరా చేయకుండా ఇతర ప్రాంతంలో ఎవరికి తెలియకుండా అన్లోడ్ చేయడానికి ప్రయత్నించిన లారీలను (ఎస్టి పిపి),జైపూర్ వద్ద పోలీసులు పట్టుకొని సీజ్ చేయడం జరిగింది లారీ డ్రైవర్లు వారి యజమానుల ఆదేశాల మేరకు నిర్మల్ లోని డెలివేరి అడ్రసు వెంగ్వాపేట్ కు వెళ్లకుండా జైపూర్ (ఎస్టి పిపి) వద్దే ఇసుకను అన్లోడ్ చేస్తే ఎక్కువ ధర వస్తుందని ఇక్కడికి తీసుకొచ్చినట్లు లారీ డ్రైవర్లు తెలిపారు ఈ విషయంపై చెన్నూర్ ఇసుక క్వారీ ఇన్చార్జి బెల్లంకొండ భార్గవ్ రావు పోలీస్ స్టేషన్ లో ఫర్యాదు సంబంధిత లారీ డ్రైవర్లు మరియు యజమానులు తప్పుడు సమాచారం ద్వారా ఇసుకను లోడ్ చేసుకొని ప్రభుత్వాన్ని తప్పుడు తోవ పట్టించేలా అలాగే ఇతర ప్రాంతంలో అధిక ధరకు విక్రయించడానికి ప్రయత్నించినట్లు ఫిర్యాదు చేయగా, ఆ ధరఖాస్తు మీద కేసు నమోదు చేసి, ఇసుక లారీ లను సీజ్ చేయడం జరిగిందని జైపూర్ ఎసిపి తెలిపారు. సీజ్ చేసిన 10 లారీలు అనంతరం సంబంధిత మైనింగ్ అధికారులకు సమాచారం అందించామని తెలిపారు ఈ సందర్భంగా ఏసిపి,జైపూర్ మాట్లాడుతూ ఈ కేసు లో ఎంతటి వారైనా బాధ్యులపై తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి ఇసుకను అక్రమంగా రవాణా చేయడం లేదా డెలివేరి చేయాల్సిన ప్రదేశం లో కాకుండా ఇతర ప్రాంతాల్లో అన్లోడ్ చేయడానికి ప్రయత్నించినచో అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఏసిపి హెచ్చరించారు.

## బాబు బడికి పోలేదా...?

**విద్యార్థిని పలకరించిన కలెక్టర్**



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, మార్చి 07(నినాదం) :** జిల్లా కలెక్టర్ కె. హరిత దాహేగాం మండల పర్యటనలో భాగంగా మార్గమధ్యంలో ఐనం గ్రామం వద్ద ఓ బాలుడు రోడ్డుపై కనిపించడంతో తన వాహనాన్ని ఆపి అతనిని ఆప్యాయంగా పలకరించారు. “బాబు బడికి వెళ్తున్నావా?” అని కలెక్టర్ ప్రశ్నించగా, ఆ బాలుడు బడికి వెళ్లడం లేదని తెలిపాడు. “ఎందుకు ఈరో జు బడికి వెళ్లలేదు?” అని కలెక్టర్ అడగగా, తన ఒంటిపై దురద సమస్య ఉండటంతోనే పాఠ శాలకు వెళ్లలేదని బాలుడు చెప్పాడు.దీనిపై స్పందించిన కలెక్టర్ కె. హరిత విద్యార్థి ఆరోగ్యం గురించి తెలుసుకొని, ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. అలాగే విద్యార్థులు పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరవుతూ చదువుపై దృష్టి పెట్టాలని, విద్యతోనే మంచి భవిష్యత్తు సాధ్యమవుతుందని తెలిపారు.కలెక్టర్ చూపిన ఆప్యాయతతో బాలుడు ఆనందం వ్యక్తం చేశాడు.

## అక్షయ ఫౌండేషన్ వారు పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ







**చెన్నూర్ మార్చి 07(నినాదం):** మహిళ దినోత్స వం పురస్కరించు కొని మంచిర్యాల అక్షయ ఫౌండేషన్ వారిచే చెన్నూరు మండలంలోని అక్కపల్లి గ్రామం లో నిరుపేద గిరిజన మహిళలకు నిత్యవ సర సరుకులు, బెడ్షీట్లు, వస్త్రాలు పంపిణీ చేశారు మహిళా దినోత్సవం పురస్కరించుకొని గిరిజన మహిళ లను శాలువాలు కప్పి సత్కరించా రు. ఈ సంద ర్భంగా ట్రస్ట్ సభ్యులు ఉషా సురేష్ మాటా డుతూ మారుమూల ప్రాంతాలలో ఉంటున్న మహిళలు చైతన్యవంతులు కావాలని స్వశక్తిగా మారి అన్ని రంగాల్లో ముందుండాలని కోరారు. మా ట్రస్ట్ వారిచే గత ఆరు సంవత్సరాలుగా మంచిర్యాల జిల్లా లో మారుమూల ప్రాంతాలలో ఉంటున్న నిరుపేదలను తమవంతు సహాయంగా నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తూ వస్తున్నామని వారి పేర్కొన్నారు.సమాజంలో మహిళలు చదువు తోపాటుగా నైపుణ్యాలను కలిగి ఉండాలని తద్వారా కుటుంబం ఆర్థికంగా పుంజుకుంటుదని కోరారు. మహిళ శక్తిగా మారిన ప్పుడు దేశ అభివృద్ధి జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఉషా సురేష్,తిరుమల, శ్రీవాణి,పద్మ, రజిత తో పాటుగా గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# ఇసుక మాఫియా బరితెగింపు..!

**ప్రశ్నించినవారిపై భౌతిక దాడులు**
**నాగర్‌గూడ ఈసీ వాగులో విచ్చలవిడిగా తవ్వకాలు**
**అర్ధరాత్రి జెసిబీలు, టిప్పర్లతో అక్రమ రవాణా**
**వాగు పక్కనే భారీ డంపులు**
**దందాకు అధికారుల అండ అంటూ ఆరోపణలు**



**చేవెళ్ల, మార్చి 07 (నినాదం):** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గంలోని షాబాద్ మండల పరిధిలో నాగర్‌గూడ ఈసీ వాగులో ఇసుక మాఫియా రెచ్చిపోతోంది. పగలు–రాత్రి తేడా లేకుండా జరుగుతున్న అక్రమ తవ్వకాలతో దళారులు లక్షల్లో డబ్బులు దండుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈ దందా నిర్భయంగా సాగుతోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ అక్రమ తవ్వకాల వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం కలుగుతోంది. భూగర్భ జలాలు దెబ్బతినడంతో పాటు వాగు పరిసర ప్రాంతాల్లోని రైతుల భూములు కోతకు గురవుతున్నాయి. దీంతో రైతులకు, ప్రభుత్వ ఆదాయానికి నష్టం వాటిల్లుతోంది.

### రాత్రివేళ తవ్వకాలు జోరు

రాత్రి 10 గంటలు దాటితే జెసిబీలు, టిప్పర్లు, ట్రాక్టర్ల శబ్దాలతో వాగు పరిసరాలు మారు మోగుతున్నాయి. జెసిబీలతో తవ్విన ఇసుకను టిప్పర్లు, ట్రాక్టర్లతో వాగు గడ్డపై పెద్ద డంపులు చేసి తరలిస్తున్నారు. ఇల్లు నిర్మించుకునే సామాన్య ప్రజలకు ఇసుక అందని ద్రాక్షగా మారింది. నాగర్‌గూడలో లోకల్‌గా ఒక్క లోడును సుమారు రూ.3 వేలకే విక్రయిస్తుండగా, చేవెళ్ల–షాబాద్ ప్రాంతాలకు రూ.12 వేల నుంచి రూ.15 వేల వరకు అమ్ముతూ భారీ లాభాలు పొందుతున్నట్లు సమాచారం.

### అడిగితే బెదిరింపులు

అక్రమ ఇసుక రవాణా గురించి ప్రశ్నించిన వారిపై మాఫియా దళారులు బెదిరింపులకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

### నిఘా వైఫల్యం

అధికారుల కఠిన చర్యలు లేకపోవడం వల్లే ఇసుక మాఫియా రెచ్చిపోతుందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.







### రిపోర్టర్లపై దాడికి యత్నం

శనివారం మధ్యాహ్నం సుమారు 3 గంటల సమయంలో అక్కడి నుంచి వెళ్తున్న రిపోర్టర్లు పెద్ద మొత్తంలో డంప్ చేసిన ఇసుకను గమనించి ఫోటోలు తీస్తుండగా, ఇసుక మాఫియా దళారుడిగా భావిస్తున్న సయ్యద్ అజీమ్ తండ్రి ఖలీల్ అనే వ్యక్తి టీజీ 12 ఏ 1772 నంబర్ కారులో వెంబడిస్తూ దాడికి యత్నించినట్లు తెలిపారు. నాగర్‌గూడ టౌన్‌లోని 9 బావార్చి వద్ద "మీరు ఎవరు ఫోటోలు తీయడానికి? మేం అధికారులను మేనేజ్ చేస్తాం" అంటూ బూతు పదజాలంతో దూషించినట్లు తెలిపారు. ఈ ఘటనపై షాబాద్ ఎమ్మార్వో అన్వర్, సీఐ కాంతారెడ్డికి ఫిర్యాదు చేసి, అక్రమ ఇసుక మాఫియా దళారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.



# ఇకనైనా మారండి... అతి వేగం మానండి

## యువతకు ఏసిపి ప్రశాంత్ రెడ్డి విజ్ఞప్తి

**ఓ రోడ్డు ప్రమాద ఘటనా స్థలంలో ఆవేదన...**
**సోషల్ మీడియాను షేక్ చేసిన ఆ వీడియో**

**విధి నిర్వహణలో కట్టుదిట్టంగా ఉండటమే కాదు, సమాజం పట్ల బాధ్యతతో యువతను చైతన్యపరిచే పోలీస్ అధికారిగా హన్మకొండ జిల్లా ఖాజీపేటలో ఏసీపీ ప్రశాంత్ రెడ్డి గుర్తింపు పొందుతున్నారు. ప్రమాదాలు జరిగాక కేవలం కేసులు నమోదు చేసుకోవటమే కాకుండా, వాటి నుంచి పాఠాలు నేర్చుకోవాలని ప్రజలకు సూచిస్తూ అవగాహన కల్పిస్తున్నారు. యువత భవిష్యత్తు సురక్షితంగా ఉండాలనే లక్ష్యంతో, మానవతా దృక్పథంతో ఆయన చేస్తున్న ప్రయత్నాలు స్థానికుల ప్రశంసలు అందుకుంటున్నాయి.** - హన్మకొండ మార్చి 7 (నినాదం):

యువత నిర్లక్ష్యంగా హై స్పీడ్‌లో బైక్‌లు నడపడం వల్ల జరిగే ప్రమాదాలు కుటుంబాలకు తీరని విషాదాన్ని మిగులుస్తున్నాయని ఖాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకులు మృతి చెందిన ఘటన నేపథ్యంలో ఆయన సంఘటన స్థలానికి చేరుకున్నారు. స్థానిక ప్రజలు, యువతను ఉద్దేశించి సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత హై స్పీడ్‌కు దూరంగా ఉండాలని, రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఒక క్షణం వేగం జీవితాలను అంధకారంలోకి నెట్టేస్తుందని, కుటుంబాలు కన్నీటి పర్యంతం అవుతాయని తెలిపారు. కాగా గతంలో ఆయన కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో ఇన్స్ పెక్టర్ గా పనిచేసారు.ఆ సమయంలోనూ అక్కడి ప్రజలందరితో 'జనగణమన' నినాదాన్ని పలికిస్తూ దేశభక్తి, మానవతా విలువలను గుర్తు చేశారు. యువత సమాజానికి ఆదర్శంగా నిలవాలని, వారి



భవిష్యత్తు సురక్షితంగా ఉండాలనే ఆలోచనతోనే తాను ఎప్పుడూ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నానని తెలిపారు. ప్రాణ భద్రతే అత్యంత ముఖ్యమని, జాగ్రత్తగా వాహనాలు నడిపితేనే ఇటువంటి ప్రమాదాలను నివారించవచ్చని ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఆయన మాటలు అక్కడి యువతలో ఆలోచన కలిగించాయని స్థానికులు తెలిపారు.అతివేగం కాదు సురక్షిత ప్రయాణమే జీవితం కాపాడుతుందని యువతకు ఆయన విజ్ఞప్తి చేశారు.







## పేద ప్రజలకు వైద్య ఖర్చులను తగ్గించడంలో జన ఔషధీ పథకం ఎంతో ఉపయోగకరం

**ఎంపీ ఈటల రాజేందర్**

**మల్కాజిగిరి, మార్చి 7(నినాదం)** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమక్షంలో అమలు చేస్తున్న భారతీయ జన ఔషధీ పథకం ద్వారా ప్రజలకు తక్కువ ధరలకు నాణ్యమైన ఔషధాలు అందుబాటులోకి వచ్చాయని, సాధారణ ప్రజలు, మధ్యతరగతి కుటుంబాలు, వృద్ధులు, పేద ప్రజలకు వైద్య ఖర్చులు తగ్గించడంలో ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా మారిందని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. నేరేడ్‌మెట్ డివిజన్ ఆర్కేపురం ఆఫీసర్స్ కాలనీలోని గీతా జ్ఞాన్ భవన్‌లో శనివారం గోపు రమణా రెడ్డి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి పథకం వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ నేరేడ్ మెట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొతపల్లి మీనా ఉపేందర్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వేలాది జన ఔషధి కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు అవసరమైన మందులను అందుబాటులోకి తీసుకువచ్చిన కేంద్ర ప్రభుత్వాన్ని అభినందించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జన ఔషధి కేంద్రాల ద్వారా మందులు కొనుగోలు చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి, మాజీ కార్పొరేటర్ లు క్యానం రాజ్యలక్ష్మి , శ్రవణ్, బీజేపీ సీనియర్ నాయకులు కొతపల్లి ఉపేందర్ రెడ్డి, సత్యనారాయణ, సుధాకర్, శ్యామ్, సాయి, ఆకారం సాయి, మహాపాత్ర, సుదర్శని, ప్రసన్న, కాలనీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం పౌష్టికాహారం అందాలి

**నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**నాగర్ కర్నూల్ మార్చి 7 (నినాదం)** నాగర్ కర్నూల్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించడంతో పాటు పాఠశాలల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. శనివారం తెల్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కిచెన్‌ను సందర్శించి కూరగాయలు తాజాగా ఉన్నాయా లేదా అనే విషయాన్ని పరిశీలించారు. అలాగే వంట సరుకుల నాణ్యతను తనిఖీ చేసి, మెనూ ప్రకారం విద్యార్థులకు గుడ్లు అందజేయాలని సూచించారు. పాఠశాలలో వంట మహిళలు కట్టెల పొయ్యిపై వంట చేయడం గమనించిన కలెక్టర్, త్వరలోనే సిలిండర్లు అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. ఇకపై సిలిండర్లపైనే వంట చేయాలని కలెక్టర్ సూచించారు. అలాగే పాఠశాల



ఆవరణలో పీఎం శ్రీ నిధుల ద్వారా నిర్మిస్తున్న సైన్స్ ల్యాబ్, అదనపు తరగతి గదులను పరిశీలించి, నాణ్యత ప్రమాణాలతో నిర్మాణ పనులు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. భవన నిర్మాణ నాణ్యత, ప్రహరీ, ప్రవేశ మార్గాలు, గదుల రూపకల్పన, పచ్చదనం, మూత్రశాలలు, నైపుణ్యాభివృద్ధి కోసం ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ఇదే సందర్భంగా పదవ



తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న సోషల్ స్టడీ ప్రాక్టీస్ టెస్ట్ పరీక్షలను కూడా కలెక్టర్ పరిశీలించారు. రానున్న పదవ తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రతి విద్యార్థికి మెరుగైన బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట డిపిఓ శ్రీరాములు , తెలకపల్లి సర్పంచ్ కొమ్ము చంద్రశేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శోభన్ బాబు తదితరులు ఉన్నారు.

## ఉస్తాద్ భగత్‌సింగ్.. నెట్‌ఫ్లిక్స్‌తో కుదిరిన డీల్

ఉస్తాద్ భగత్ సింగ్‌గా ప్రేక్షకుల్ని పలకరించేందుకు సిద్ధమవుతున్నారు కథానాయకుడు పవన్ కల్యాణ్ . ఆయన ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రాన్ని హరీశ్ శంకర్ తెరకెక్కించిన సంగతి తెలిసిందే. మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో సినిమా ప్రచారంలో భాగంగా వరుస ఇంటర్వ్యూల్లో పాల్గొంటున్న హరీశ్ శంకర్ ఆసక్తికర విషయాలను పంచుకుంటున్నారు.



సినిమా షూటింగ్ ప్రారంభమైన కొన్ని రోజుల్లోనే ఓటీటీ డీల్ కుదిరినట్లు ఆయన తాజాగా తెలిపారు. తన వ్యక్తిగత పరిశీలన కోసం కీలక సన్నివేశాలను ఎడిట్ చేసి ఒక చిన్న వీడియో సిద్ధం చేసుకున్నానని.. ఆ విజువల్స్ చూసిన నెట్‌ఫ్లిక్స్ ప్రతినిధులు సినిమాపై సంతృప్తి వ్యక్తం చేశారని హరీశ్ శంకర్ పేర్కొన్నారు. ఆ క్లిప్స్‌లోని కంటెంట్, మేకింగ్ స్టైల్ నచ్చడంతో 20 నిమిషాల్లోనే డీల్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని ఆయన వివరించారు. రూ.80కోట్ల కు ఈ సినిమా ఓటీటీ డీల్ కుదిరినట్లు తెలుస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో శ్రీలీల, రాశీ ఖన్నా కథానాయికలుగా నటిస్తున్నారు. 'గబ్బర్ సింగ్' వంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత పవన్ – హరీశ్ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి. ఓవర్సీస్‌లో దీని బుకింగ్స్ కూడా ప్రారంభమైన విషయం తెలిసిందే.



## దీపికకు అనన్య పాండే మద్దతు

ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారిన వర్కింగ్ అవర్స్ అంశంపై తాజాగా నటి అనన్య పాండేమాట్లాడారు. కరీనా కపూర్, కల్యాణి ప్రియదర్శన్‌లతో కలిసి ఆమె 'ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియా' నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. ఇందులో వర్కింగ్ అవర్స్ గురించి ప్రస్తావించారు. 'దీపికా పదుకొణె అంకితభావం ఉన్న నటి. నేను ఆమెతో కలిసి పని చేశాను. అప్పుడు దీపిక ఎలాంటి డిమాండ్లు చేయలేదు. వర్క్‌షాప్‌లకు కూడా వచ్చేవారు. షఉటింగ్ విషయంలో ఎపరేడూ ఫిర్యాదులు చేయలేదు. ఇపరేడు ఆమె ఒక బిడ్డకు తల్లి. ఆ పాపకు కనీసం రెండేళ్లు అయినా పూర్తిగా దీపిక అవసరం ఉంటుంది. అందుకే ఇప్పుడు ఇలాంటి డిమాండ్ చేశారు. ఇందులో తప్పేం లేదు. ఆమె డిమాండ్‌కు పూర్తి మద్దతు ఇస్తాను' అని అనన్య అన్నారు. కరీనా తల్లి అయిన తర్వాత ఇండస్ట్రీలో పాత ఆలోచనా ధోరణిని మార్చేశారని అనన్య అభిప్రాయపడ్డారు. ఆమె తీసుకున్న కొన్ని నిర్ణయాలు ఇపరేడు వస్తోన్న హీరోయిన్లకు ఎంతో ధైర్యాన్ని ఇస్తున్నాయన్నారు. పరిశ్రమలో హీరోయిన్స్ తమ వ్యక్తిగత జీవితానికి, వృత్తికి మధ్య సమతుల్యత పాటించేలా నిర్మాతలతో చర్చలు జరపడంలో తప్పలేదని అనన్య పేర్కొన్నారు.

NINADAM CINEMA

# దురంధర్-2 ట్రైలర్ విడుదల

**19న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు నిర్ణయం**



ఆదిత్య ధర్ దర్శకత్వంలో రణ్‌వీర్ సింగ్ హీరోగా వచ్చిన చిత్రం 'ధురంధర్' గతేడాది చివర్లో విడుదలై సూపర్ హిట్‌ను సొంతం చేసుకుంది. దీనికి సీక్వెల్‌గా 'ధురంధర్:ది రివెంజ్' రానుంది. ఈ చిత్రం మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. మొదటి భాగం హిందీలో మాత్రమే విడుదల కాగా.. రెండో పార్ట్ హిందీతో పాటు తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో రిలీజ్ అవుతుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను విడుదల చేశారు ఈసారి పాకిస్థాన్ భవిష్యత్‌ను నిర్ణయించేది భారత్' అంటున్నారు రణ్‌వీర్ సింగ్. ఆయన కథానాయకుడిగా ఆదిత్యధర్ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్2: ది రివెంజ్'. సారా అర్జున్ కథానాయిక. మాధవన్, సంజరుదత్, అర్జున్ రాంపాల్ కీలక పాత్రలు పోషించారు. ఈ సందర్భంగా శనివారం విడుదల చేసిన ట్రైలర్ సినిమాపై అంచనాలను పెంచింది. 'ధురంధర్: పార్ట్1'తో పోలిస్తే రెండో భాగంలో యాక్షన్‌తో పాటు ఎమోషనల్ డ్రామాకు పెద్ద పీట వేసినట్లు తెలుస్తోంది. మరోవైపు 'ధురంధర్'కు వచ్చిన క్రేజ్‌ను ఒడిసిపట్టుకునేందుకు చిత్ర బృందం సమాయత్తమవుతోంది.

## చిరుకు ఎన్టీఆర్ అవార్డు అభినందనీయం

**అవార్డు విజేతలకు శుభాకాంక్షలు తెలిపిన పవన్**

అగ్ర కథానాయకుడు చిరంజీవిని ఎన్టీఆర్ జాతీయ పురస్కారం వరించింది. దీంతో ఆయనకు అభినందనలు చెబుతూ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పోస్ట్ పెట్టారు. ఈ వార్త తనకెంతో సంతోషాన్నిచ్చిందని తెలిపారు. తెలుగు సినీ పరిశ్రమలో చిరంజీవి ప్రస్థానం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. గద్దర్ అవార్డులకు ఎంపికైన ప్రతి ఒక్కరికీ పవన్ శుభాకాంక్షలు తెలిపారు.



# గద్దర్ సినీ అవార్డుల ప్రకటన

**చిరంజీవికి ఎన్టీఆర్ జాతీయ అవార్డు**
**ఉత్తమ చిత్రంగా రాజు వెడ్స్ రాంబాయి**
**ఉత్తమ నటుడిగా నాగచైతన్య.. ఉత్తమ నటిగా రష్మిక మందన్నా**
**ఉగాది రోజు అవార్డుల బహుకరణ**

గద్దర్ సినీ అవార్డులను తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. 2025లో విడుదలైన చిత్రాలకు గద్దర్ అవార్డులను శనివారం ప్రకటించారు. అగ్ర నటుడు చిరంజీవిని ఎన్టీఆర్ జాతీయ పురస్కారంతో సత్కరించనున్నారు. ఇక, ప్రముఖ నటుడు కమల్ హాసన్‌ను పైడి జయరాజ్ అవార్డు, గేయ రచయిత సుద్దాల అశోక తేజను సినారె అవార్డు వరించింది. 2025 జనవరి 1 నుంచి డిసెంబర్ 31 వరకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ద్వారా సర్టిఫికెట్ పొందిన చిత్రాలకు, షార్ట్‌ఫిల్మ్‌లకు ఈ అవార్డులు ప్రకటించారు. మార్చి 19 ఉగాది రోజున ఈ పురస్కారాల ప్రదానం జరగనుంది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా నిర్వహిస్తున్న 'గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్' రెండో విడత విజేతలను జ్యూరీ కమిటీ ప్రకటించింది. ఈ ఏడాది అవార్డుల్లో దిగ్గజ నటీనటులు, సాంకేతిక నిపుణులకు పెద్దపీట వేశారు. ఈ ఏడాది వివిధ విభాగాల్లో ఎంపికైన ప్రముఖుల జాబితాను ప్రకటించింది. స్పెషల్ అవార్డుల విభాగంలో ఎన్టీఆర్ జాతీయ అవార్డు – చిరంజీవిని వరించింది. రఘుపతి వెంకయ్య అవార్డు – రమేశ్ ప్రసాద్, పైడి జయరాజ్ అవార్డు – కమల్ హాసన్,నాగిరెడ్డి చక్రపాణి అవార్డు – అశ్వనీదత్,ఏఎన్ఆర్ అవార్డు – జయసుధ, టీఎల్.కాంతారావు అవార్డు – ఆర్.నారాయణ మూర్తి,సి.నారాయణ రెడ్డి అవార్డు – సుద్దాల అశోక తేజ,బీఎన్ రెడ్డి అవార్డు – సింగీతం శ్రీనివాసరావు లను వరించాయి. ఇక ఉత్తమ చిత్రంగా రాజు వెడ్స్ రాంబాయి, ఉత్తమ ద్వితీయ చిత్రంగా దండోరా, ఉత్తమ తృతీయ చిత్రంగా ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షోలను ఎంపిక చేశారు. ఉత్తమ నటుడు – నాగచైతన్య (తండేల్),ఉత్తమ నటి – రష్మిక (ది గర్ల్






ఫ్రెండ్),ఉత్తమ దర్శకుడు – సాయిలు (రాజు వెడ్స్ రాంబాయి),బెస్ట్ ఫీచర్ ఫిల్మ్ అన్ నేషనల్ ఇంటిగ్రేషన్ – తండేల్,ఉత్తమ సందేశాత్మక చిత్రం – కోర్ట్,ఉత్తమ ప్రజాదరణ చిత్రం – సంక్రాంతికి వస్తున్నాం,ఉత్తమ నూతన దర్శకుడు – సాయి మార్తాండ్ (లిటిల్ హార్ట్స్),ఉత్తమ బాలల చిత్రం–అనగనగా ఉత్తమ సహాయ నటుడు – శివాజీ (దండోరా),ఉత్తమ సహాయ నటి – భూమిక (యుఫోరియా),ఉత్తమ సంగీత దర్శకుడు – మార్క్ రాబిన్ (దండోరా),ఉత్తమ గాయకుడు – అనురాగ్ కులకర్ణి (రాజు వెడ్స్ రాంబాయి),ఉత్తమ గాయని – సాహితీ చాగంటి (కన్నప్ప), ఉత్తమ బాలనటుడు – మాస్టర్ రోహన్ (ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో),ఉత్తమ కథా రచయిత – గుణశేఖర్ (యుఫోరియా),ఉత్తమ స్క్రీన్ ప్లే – అనిల్ రావిపూడి (సంక్రాంతికి వస్తున్నాం),ఉత్తమ గేయ రచయిత – నందకిశోర్ (కుబేర),ఉత్తమ సినిమాటోగ్రాఫర్ – కార్తీక ఘట్టమనేని (మిరారు),ఉత్తమ ఎడిటర్ – శ్రీకర్ ప్రసాద్ (మిరాయ్), ఉత్తమ ఆడియోగ్రాఫర్ – ఎం.ఆర్ రాధాకృష్ణన్ (కిష్కింధపురి),ఉత్తమ కొరియోగ్రాఫర్ – సందీప్ (ఛాంపియన్), ఉత్తమ ఆర్ట్ డైరెక్టర్ – తోటతరణి (ఛాంపియన్), ఉత్తమ మేకప్ ఆర్టిస్ట్ – గోవిందరాజు (అఖండ –2), ఉత్తమ కాస్ట్యూమ్ డిజైనర్ – చంద్రకాంత్ (ఛాంపియన్),ఉత్తమ యాక్షన్ కొరియోగ్రాఫర్ – పీటర్ హెయిన్స్ (ఛాంపియన్), స్పెషల్ జ్యూరీ అవార్డుల కింద శ్రీరాజ్ రాచకొండ (23 ఫిల్మ్),చైతు జొన్నలగడ్డ (రాజు వెడ్స్ రాంబాయి),రోషన్ మేక (ఛాంపియన్),అనంతిక (8 వసంతాలు)కు దక్కాయి. గద్దర్ అవార్డులపై సినీరంగం హర్షం వ్యక్తం చేస్తోంది. ఈ అవార్డులను మార్చి 19న ఉగాది పర్వదినం సందర్భంగా అత్యంత వైభవంగా నిర్వహించే వేడుకలో ప్రదానం చేయనున్నారు.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787